

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం | డిసెంబర్ 05, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌ను కసిగా ఓడించిన ప్రజలు

- డబ్బులివ్వకపోయినా గెలిచిన కాంగ్రెస్
- ప్రభుత్వం, ఎమ్మెల్యేలపై వ్యతిరేకత

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ 10 నియోజకవర్గాల్లో, బీఆర్ఎస్ 2 నియోజకవర్గాల్లో విజయం సాధించాయి. ఎగ్జిట్ పోల్స్‌ను తారుమారు చేస్తూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించింది. బిఆర్ఎస్‌కు పెట్టని కోటగా వున్న ఉమ్మడి వరంగల్ జిల్లా బీటలు బారడానికి ప్రధానంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత, సీఎం కేసీఆర్ వ్యవహార‌శైలితోపాటు ఎమ్మెల్యేలపై వున్న వ్యతిరేకతే ప్రధాన కారణంగా రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. అంతేకాకుండా ఎమ్మెల్యేల చుట్టు వున్న కోటరీ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వుంది. కోటరీ పట్ల బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యులు తీవ్ర వ్యతిరేకత వుండడంతో ఎన్నికల్లో వారు అంకితభావంతో పనిచేయలేదు. ఈ కారణాలతో బీఆర్ఎస్ భారీ మూల్యం చెల్లించుకుంది. బీఆర్ఎస్ గెలిచిన రెండు స్థానాలు స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చడం వల్లనే విజయం సాధించగలిగారు. ప్రతిసారి సర్వేల ఆధారంగానే పార్టీ టికెట్‌లిస్తామని, సర్వేల ఆధారంగా భారీ మెజార్టీతో గెలుస్తున్నామని ప్రకటించే సీఎం కేసీఆర్ ఈసారి ఏ బహిరంగ సభలోనూ అలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఆయన ప్రసంగాల్లో వాడీ, వేడి తగ్గింది. ప్రజలను ఆయన ప్రసంగాలు ఆకర్షించలేదు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 10 నియోజక వర్గాల్లో విజయదుందుభి మోగించింది. బీఆర్ఎస్ కేవలం 2 నియోజవకర్గాలకే పరిమితం కావాల్సి వచ్చింది. ఇంతగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఫలితాలు రావడానికి గల కారణాలను విశ్లేషిస్తే సీఎం కేసీఆర్ వైఖరి మొదలు మాజీ ఎమ్మెల్యేలు, వారి అనుచరులపై వున్న వ్యతిరేకత వరకు అన్నీ కారణాలుగానే స్పష్టమవుతుంది. సీఎం కేసీఆర్ తన ఎమ్మెల్యేలపై ఎంత పెద్ద ఆరోపణలు వచ్చినా పట్టించుకోలేదు. అవినీతి ఆరోపణలు వచ్చినా, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, భూ కబ్జాలు, అక్రమ మైనింగ్ చేసినా పట్టించుకోలేదు. ఇవన్నీ ఇలా వుంటే నిరుద్యోగుల్లో టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీలపై స్పందించకపోవడం వారిలో తీవ్ర వ్యతిరేకతన పెంచింది. ఉద్యోగులకు వేతనాలు ప్రతినెలా వారం, పది రోజుల తరువాత ఇవ్వడం పట్ల ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తిని పెంచింది. ఎమ్మెల్యేలు పలు పథకాల్లో అవినీతికి పాల్పడుతున్నారని, వారి జాతకం నా చేతుల్లో వుందని ప్రకటించిన కేసీఆర్ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యేలపై వ్యతిరేకత వున్నా, వారికే పార్టీ టికెట్ నిచ్చారు. ద్వితీయశ్రేణి నాయకత్వం ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. సీఎం కేసీఆర్ లెక్కలేనితనమే ఈ ఎన్నికల ఫలితాలు.

ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత..?

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పాలకుర్తి నియోజకవర్గంలో ప్రవాస భారతీయులు హనుమాండ్ల ఝాన్సీ, రాజేందర్‌రెడ్డిలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మోసం చేసిన విషయం నియోజకవర్గంలో 'ఎర్రబెల్లి'పై తీవ్ర వ్యతిరేకతను పెంచింది. ఎన్నికల్లో 'ఎర్రబెల్లి'ని ఓడించడానికే ఆ కుటుంబం రంగంలోకి దిగడం గమనార్హం. ఎన్నికల ప్రచారంలోనూ వారిని ఇబ్బందులకు గురిచేయడం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను పెంచింది. ఇది 'ఎర్రబెల్లి' ఓటమికి కారణమైంది. మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌పై ఆరోపణలు వచ్చినా, హుజురాబాద్ ఉప ఎన్నికల సందర్భంలో అక్కడ ప్రచారంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌పై ఆరోపణలు వచ్చినా, వరంగల్ పశ్చిమలో భూ కబ్జాలపై సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు ఫిర్యాదులు వెళ్లిన పట్టించుకోకపోవడం తీవ్ర ప్రభావాన్ని చూపింది. అంతే కాదు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నరేందర్ ఒంటెద్దు పోకడలపై పలుమార్లు సొంత పార్టీ నేతలు, కార్పొరేటర్లు తీవ్ర ఆరోపణలు చేసినా పార్టీ నాయకత్వం పట్టించుకోలేదు. సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేనే బాస్ అని వ్యాఖ్యానించడంతో నియోజకవర్గస్థాయిలో అక్రమాలు పెరిగాయి. వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు, పరకాల నియోజకవర్గాల్లో భూఆక్రమణాలు జరిగాయి. అక్రమ మైనింగ్ పెద్ద ఎత్తున జరిగింది. బెదిరించి భూములు కొనుగోలు చేయడం పెరిగింది. ఈ విషయాలపై ఎప్పటికప్పుడు బాధితులు మంత్రి కేటీఆర్‌కు ట్విట్టర్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవు. హన్మకొండలో ఒక ప్రముఖ వైద్యుడు తన ఆసుపత్రికి రెండు వైపులా అక్రమంగా దారిని ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టిన వ్యవహారంపై సదరు డాక్టర్ సీఎం కేసీఆర్‌తోపాటు మంత్రి కేటీఆర్, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా బుట్టదాఖలు చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అనుచరులు తన ఇంటిని కబ్జా చేశారని బాధితుడు గుర్రం జక్కయ్య నామినేషన్ వేసి ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడం గమనార్హం.



ఎమ్మెల్యేలను నియంత్రించని కేసీఆర్..?

క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలు అక్రమాలు చేసినా సీఎం స్థానంలో వున్న కేసీఆర్ పట్టించుకోకపోవడంతో ఎమ్మెల్యేలు పేట్రేగిపోయారు. ఒక కలెక్టర్ పట్ల అనుచితంగా వ్యవహరించినా, భూములను కబ్జా చేసినా, వివాదాస్పద వ్యాఖ్యలు చేసినా, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా కేసీఆర్ పట్టించుకోలేదు. ఎమ్మెల్యేలే బాస్‌లనే విధానం క్షేత్రస్థాయిలో నాయకులను అణిచివేయడానికి ఉపయోగపడింది. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన నేతలను ఈ విధానంతో ఎమ్మెల్యేలు తొక్కిపడేశారు. ఏ నియోజకవర్గం చూసినా ఈ విధానంతో నష్టపోయిన బాధితుల్లో ఎక్కువ మంది ఉద్యమకారులే వుండడం గమనార్హం. పదవులు రాక, పార్టీలో ప్రాధాన్యం లేక తీవ్ర మనస్తాపంతో చేసేది లేక సర్దుకుపోయిన నేతలంతా తాజా ఎన్నికల్లో సొంత పార్టీ అభ్యర్థులను ఓడించడానికి అన్ని శక్తులు ఉపయోగించారు.

కేటీఆర్ చెప్పినోళ్లంతా ఓటమి..?

మంత్రిగా, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎన్నికకు రెండు, మూడు నెలల ముందు కేటీఆర్ భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని చెప్పిన అభ్యర్థులందరూ ఓడిపోయారు. వరంగల్ పశ్చిమలో దాస్యం వినయ్‌భాస్కర్ భారీ మెజార్టీతో గెలుస్తారని, ముందుగానే అభ్యర్థిత్వం ప్రకటించారు. 'దాస్యం' తాజా ఎన్నికల్లో ఓడిపోయారు. పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ప్రకటించి, 'చల్లా'కు పోటీనే లేదని, గతంలో పోటీ చేసినవాళ్లు పారిపోయారని 'కొండా' దంపతులనుద్దేశించి వ్యాఖ్యానించారు. 'చల్లా' భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ప్రకటించారు. 'చల్లా' ఓడిపోయారు. భూపాలపల్లిలో కేటీఆర్ సిట్టింగ్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రజలను చూసి ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలను చూస్తుంటే ఎటువంటి సందేహం లేదని, గండ్ర వెంకటరమణారెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని అభ్యర్థిత్వం ప్రకటించారు. ఇక్కడ బిఆర్ఎస్ సుమారు 50 వేల పైచిలుకు భారీ మెజార్టీతో ఓడిపోయింది. వర్ధన్నపేటలో బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు గతంలో 97 వేల మెజార్టీ వచ్చిందని, ఈసారి లక్ష మెజార్టీ వస్తుందని, ఇక్కడ 'అరూరి'కి పోటీనే లేదని ప్రకటించారు. 'అరూరి' కాంగ్రెస్ అభ్యర్థి కె.ఆర్ నాగరాజు చేతిలో 22 వేల మెజార్టీతో ఓడిపోయారు.

'సిట్టింగ్'ల మార్పుతో..?

బీఆర్ఎస్ పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు డాక్టర్ టి. రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని మార్చి వారి స్థానంలో ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డిలను బరిలోకి దించింది. ఈ రెండు నియోజకవర్గాల్లోనే బీఆర్ఎస్ గెలవడం గమనార్హం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య, చల్లా ధర్మారెడ్డి, దాస్యం వినయ్‌భాస్కర్, నన్నపనేని నరేందర్, అరూరి రమేశ్, శంకర్‌నాయక్‌లపై తీవ్ర ఆరోపణలున్నాయి. ఈ ఎన్నికల్లో సిట్టింగ్'లను పెద్ద సంఖ్యలో మారుస్తారని తొలుత ప్రచారం జరిగినా, ఇందుకు భిన్నంగా పెద్దగా మార్పులు లేకుండానే సిట్టింగ్'లనే బరిలోకి దించారు.

డబ్బులు ఇవ్వకపోయినా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు..?

డబ్బులు ఇవ్వకపోయినా, అభ్యర్థులను చివరి నిమిషంలో ప్రకటించినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించారు. వర్ధన్నపేట, పరకాల, వరంగల్ పశ్చిమ, డోర్నకల్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ డబ్బులు పెద్దగా ఖర్చు చేయలేదు. బీఆర్ఎస్ అభ్యర్థులతో పోలిస్తే తక్కువగానే ఖర్చు చేశారు. అయినా ప్రజలు బీఆర్ఎస్ నేతల నుండి డబ్బులు తీసుకొని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారు. డోర్నకల్ నియోజకవర్గంలో రాష్ట్రంలోనే చివరికి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్‌ని ప్రకటించారు. 'జాటోత్' బీఆర్ఎస్ అభ్యర్థి

▸ మిగతా 2 లో...

కేబినెట్ బెర్త్ కోసం త్రిముఖ పోటీ

- రేసులో సీతక్క, సురేఖ, రేవూరి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి రాష్ట్ర మంత్రివర్గంలో ములుగు ఎమ్మెల్యే సీతక్కకు బెర్త్ దక్కుతుందని సర్వత్రా చర్చ జరుగుతుంది. మంత్రుల రేసులో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొండా సురేఖ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిల పేర్లు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ సీఎం అభ్యర్థి రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితురాలు కావడంతో సీతక్కకు మంత్రి పదవి ఖాయమని భావిస్తున్నారు. రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితులుగా వున్న 'కొండా' దంపతులకు కూడా ప్రాధాన్యత లభిస్తుందని ప్రచారం జరుగుతుంది. బిసి మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన కొండా సురేఖ 5వ సారి ఎమ్మెల్యేగా విజయం సాధించింది. వైఎస్సార్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన అనుభవముంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి 4వసారి ఎమ్మెల్యేగా గెలిచారు. టిడిపి అభ్యర్థిగా మూడుసార్లు, కాంగ్రెస్ అభ్యర్థిగా తాజాగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. వివాదరహితుడిగా, రేవంత్ సన్నిహితుడిగా పేరుంది. దీంతో రాష్ట్ర మంత్రివర్గంలో సామాజిక సమీకరణాల



నేపథ్యంలో వీరు ముగ్గురిలోనే ఎంపిక చేసే అవకాశమున్నట్లు తెలుస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబినెట్ బెర్త్ ముందు ములుగు నుండి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచిన సీతక్కకే దక్కుతుందని బలంగా ప్రచారం జరుగుతుంది. సీఎం రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితురాలు, ఆయన కష్టాల్లో వున్నప్పుడు వెన్నంటి వుండి నైతిక స్థైర్యాన్నిచ్చింది. ఈ క్రమంలోనే రేవంత్‌రెడ్డి, సీతక్కకు అధిక ప్రాధాన్యతనిస్తారు. జిల్లాలో పర్యటించిన సందర్భంలో రేవంత్‌రెడ్డి తనకు

▸ మిగతా 2 లో...

వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ ధన్యవాదాలు

ప్రజానీకం తీర్పును గౌరవిస్తాం : ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు

▸ 2 లో...



రైతు, యువత సంక్షేమమే నా ఎజెండా

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

▸ 2 లో...

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంగళవారం డిసెంబర్ 05, 2023 www.navatelangana.com

ఘంటసాల జయంతి వేడుకలు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

స్వర్గీయ పద్మశ్రీ ఘంటసాల 101వ జయంతి సందర్భంగా స్వర నీరాజనం పద్మశ్రీ ఘంటసాల జయంతి సందర్భంగా స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనం నందు భద్రాద్రి స్వర సంగమం అధ్వర్యంలో ఘంటసాల చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి ఘంటసాల గానం చేసిన పాటలను వారి గొప్పతనాన్ని వక్తలు కొనియాడారు. అదేవిధంగా స్థానిక గాయకులు, గాయనీమనులు ఘంటసాల గానం చేసిన పాటలు పాడారు.

రైతు, యువత సంక్షేమమే నా ఎజెండా : ఎమ్మెల్యే రేవూరి

నవతెలంగాణ-పరకాల

నియోజకవర్గ రైతుల,యువత సంక్షేమమే నా ఎజెండా అని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఉన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో ఫోన్ ద్వారా వివరాలు అడగగా రైతుల అభివృద్ధి ,యువత కు ఉపాధి కల్పనకు పరిశ్రమలు స్థాపన,మహిళల ఆర్థిక అభివృద్ధి మనోవికాసానికి ఫైనాన్స్ సంస్థల ఏర్పాటుతో పాటు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను నియోజకవర్గ ప్రజలకు అందించడమే ప్రధాన కర్తవ్యంతో ముందుకెళ్తానని తెలిపారు.పరకాల నియోజకవర్గంలోని పరకాల,నడికూడా, ఆత్మకూరు, దామెర, గీసుకొండ,సంగం మండలాలలోని ప్రతి గ్రామంలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందించడంతోపాటు రోడ్ల అభివృద్ధి, ప్రతి గ్రామ, గ్రామీణ సంక్షేమ ఫలాలు, విద్యా వైద్యరంగం అభివృద్ధి చేయడం, కుటీర పరిశ్రమల ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ ఉద్యోగాలు అందించే విధంగా నోటిఫికేషన్ ద్వారా ఉచిత కోచింగ్ సెంటర్ల నిర్వహణ చేపట్టడం, ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు అందే విధంగా ప్రణాళికలను ఏర్పాటు చేయడం ప్రధాన ఎజెండా అంతేకాకుండా రైతు సంక్షేమ అభివృద్ధిలో ప్రభుత్వం కల్పించడం రైతు రుణాలు సబ్సిడీ పథకాలతోపాటు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను నియోజకవర్గానికి కావలసిన వనరుల సమకల్పనకు ప్రత్యేకంగా చొరవ చూపుతానని తెలిపారు.

కేబినెట్ బెర్త్ కోసం త్రిముఖ పోటీ

(మొదటి పేజీ తరువాయి)

ఏదైనా పదవి వస్తే ముందు సీతక్కకు ఇచ్చాకనే తాను పదవిని తీసుకుంటానని ప్రకటించారు. ఈ క్రమంలో రేవంత్‌రెడ్డి సీఎం ప్రమాణస్వీకారంలోనే సీతక్క కూడా కేబినెట్ మంత్రిగా ప్రమాణం చేస్తారన్న ప్రచారం బలంగా జరుగుతుంది. ఇక వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి విజయం సాధించిన మాజీ మంత్రి కొండా సురేఖ తాజాగా 5వ సారి ఎమ్మెల్యేగా గెలిచారు. వైఎస్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన అనుభవముంది. బీసి సామాజిక వర్గానికి చెందిన నేత కావడం గమనార్హం. ఇదిలావుంటే 'కొండా' దంపతులు రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితులు. దీంతో కేబినెట్‌లో 'కొండా'కు అవకాశం దక్కుతుందన్న ప్రచారం జరుగుతుంది. సీనియర్ ఎమ్మెల్యే వివాదరహితుడిగా పేరున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి టిడిపిలో రేవంత్ రెడ్డితో అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయి. అంతేకాకుండా 4వ సారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. గతంలో 610 జీవో సబ్ కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించారు. సామాజిక వర్గరీత్యా కష్టమే అయినా, వివాదారహితుడిగా, సీనియర్ నేతగా ఆయన అవకాశాన్ని తోసిపుచ్చలేమని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. పాలకుర్తిలో మంత్రి దయాకర్‌రావును ఓడించిన యశస్వినీరెడ్డి అతిపిన్నవయస్కురాలు. మంత్రి దయాకర్‌రావును ఓడించడానికి రేవంత్‌రెడ్డి పక్కా స్కెచ్‌తో హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కుటుంబాన్ని రంగంలోకి దింపారు. సాంకేతిక కారణాలతో ఝాన్సీ స్థానంలో ఆమె కోడలు యశస్వినిరెడ్డిని రంగంలోకి దించి ఫలితాన్ని రాబట్టారు. జిల్లా అత్యధిక మెజార్టీతో విజయం సాధించిది డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్. డోర్నకల్‌లో జాటోత్ రామచంద్రునాయక్ తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి డిఎస్ రెడ్యానాయక్‌పై 53 వేల భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఏదేమైనా రాష్ట్ర కేబినెట్‌లో బెర్త్ దక్కేదెవరికో..? అన్న చర్చ సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

బీఆర్ఎస్‌ను కసిగా...

(మొదటి పేజీ తరువాయి)

6 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన డిఎస్ రెడ్యానాయక్‌ను 53 వేల భారీ మెజార్టీతో ఓడించారు. పాలకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినీరెడ్డి డబ్బులను అందకుండా చేసినా, పార్టీ కార్యకర్తలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కుటుంబంపై వున్న నమ్మకంతో అప్పులు తెచ్చి ఖర్చు చేసి భారీ మెజార్టీతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఓడించారు. వర్ధన్నపేటలో అంగబలం, అర్ధబలం వున్న బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేష్‌ను, రాజకీయాలకు కొత్తగా వచ్చిన రిటైర్డ్ ఐపిఎస్ అధికారి కె.ఆర్ నాగరాజు డబ్బులు పంచకపోయినా గెలిపించారు. పరకాలలో బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి భారీగా డబ్బులు ఖర్చు పెట్టినా, డబ్బులు ఖర్చు చేయకపోయినా కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డిని ప్రజలు గెలిపించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భిన్నమైన కారణాలతో పాటు మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత, ఎంపి సంతోష్‌కుమార్‌ల వ్యవహారశైలి వల్లనే ఈ ఓటమి సంభవించిందని బీఆర్ఎస్‌లో చర్చ జరుగుతుంది.

ఆ ఇద్దరిదీ రికార్డ్

ఒకరిది అత్యధిక మెజార్టీ మరొకరికి అత్యధిక ఓట్లు

నవతెలంగాణ-మహబూబాబాద్

వరంగల్ ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆ ఇద్దరి ఎమ్మెల్యేలది ఒక ప్రత్యేక రికార్డు ఉంది. మొత్తం 12 నియోజకవర్గాలలో పాలకుర్తి నుంచి పోటీ చేసిన యశస్విని రెడ్డి సీనియర్ మంత్రి మాజీ ఎంపీ దయాకర్ రావుని ఓడించిన చరిత్ర కాకుండా వరంగల్ ఉమ్మడి జిల్లాలో అత్యధిక ఓట్లు సాధించిన ఎమ్మెల్యేగా రికార్డ్ సాధించారు. పాలకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన యశస్విని రెడ్డి కేవలం 30 రోజుల ముందే రాజకీయాల్లో అడుగు పెట్టారు. 30 రోజుల్లో పాలకుర్తి రాజకీయ చరిత్రను తిరగరాశారు. వరంగల్ జిల్లాలో యశస్విని రెడ్డికి అందరి అభ్యర్థుల కంటే అత్యధికంగా ఒక లక్ష 25 వేల 414 ఓట్లు సాధించి మొదటి స్థానంలో రికార్డు సాధించారు అలాగే జిల్లాలో వరంగల్ తూర్పు నుంచి కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖ 66,725 ఓట్లు సాధించి ఎమ్మెల్యేగా గెలుపొందారు గెలిచిన వారి లో అతి తక్కువ ఓట్లు పొందినది కొండా సురేఖ అలాగే వరంగల్ ఉమ్మడి జిల్లా లో కాంగ్రెస్ పార్టీ నుంచి డోర్నకల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన డాక్టర్ రామచంద్రనాయక్ జిల్లాలో అందరికంటే అత్యధికంగా 53 వేల 131ఓట్ల మెజార్టీ సాధించారు. అత్యధిక మెజార్టీ సాధించిన రికార్డు డాక్టర్ రామచంద్రనాయక్ ఏ దక్కింది. ఆయన 2014లో టిడిపి నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. 2018లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. 2023లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి అనూహారీతిలో 50 సంవత్సరాల రాజకీయ చరిత్ర ఉండి ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఒకసారి మంత్రిగా పనిచేసిన డిఎస్ రెడ్యా నాయక్ ను చిత్తు చిత్తుగా ఓడించి అత్యధిక మెజార్టీ సాధించారు.

వర్ధన్నపేట నియోజకవర్గం ప్రజలందరికీ ధన్యవాదాలు : కేఆర్.నాగరాజు

నవతెలంగాణ-వర్ధన్నపేట

నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటా అన్నివేళలా అందుబాటులో ఉంటూఅండగా ఉంటానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. నవతెలంగాణ తో మాట్లాడుతూ నాగెలుపు కోసం పార్టీ కోసం పని చేసిన ప్రతిఒక్కరికినా కతజ్ఞతలు ప్రేమతో ఓటువేసి నన్ను ఆశీర్వదించిన ప్రజలందరికే నా కతజ్ఞతలు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వర్ధన్నపేట నియోజకవర్గంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిర్విరామంగా పార్టీ కోసం పనిచేసేనకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు అభిమానులకు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించిన ఓటరు మహాశయులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.

ఒక సాధారణ కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన తనకు కాంగ్రెస్ అధిష్టానం అవకాశం ఇవ్వగా ఓట్లువేసి నన్నుఎమ్మెల్యేగాఆశీర్వదించిన నియోజకవర్గప్రజలకుకేఆర్ నాగరాజు కతజ్ఞతలు తెలిపారు.

ఆడపిల్లను రక్షించండి... చదివించండి...

జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ

నవతెలంగాణ-నెల్లికుదురు



ప్రతి ఆడపిల్లను ప్రతి ఒక్కరు రక్షించండి అలాగే ఆడపిల్లను చదివించి ప్రతి ఒక్కరు ఆదుకోవాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నల్ల మాస అరుణ అన్నారు మండలంలోని కాసియా తండా గ్రామపంచాయతీ పరిధిలోని సంధ్య తండా సెక్టార్ సమావేశంలో భేటీ బచావో భేటీ పడావో అనే కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణిలకు, బాలింతలకు పోషకాహారం అందివ్వాలన్నారు. అప్పుడే వారు ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. అమ్మాయిల పట్ల వివక్షత చూపించకుండా తల్లులు అబ్బాయిని అమ్మాయిని అని చూడకుండా ఇద్దరిని సమానంగా పెంచినట్లయితే ఆడపిల్లలు వివక్షకి గురికాకుండాకాపాడుకోవచ్చని తెలియచేశారు. అమ్మాయిని రక్షించండి అమ్మాయిని చదివించండి అని కోరినట్లు తెలిపారు. భ్రూణహత్యలు చేయకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బాల్య వివాహాలు గురించి, హెల్ప్ లైన్ నంబర్స్ 1098, 181,100, గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉష, అంగన్వాడి టీ చర్లు బి.పద్మ మంజుల రాణి, ఇరానీ హిమబిందు, రాజేశ్వరి, మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ సంధ్యారాణి, రాకేష్ వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

కబ్జా కోరల్లో సింగరేణి స్థలాలు

- బాబుక్యాంపులో క్వార్టర్స్.. ఖాళీ స్థలం ఆక్రమణ
- యధేశ్చగా నిర్మాణాలు
- అడ్డుకున్న సింగరేణి ఎస్టేట్ అధికారులు
- ఖాళీ స్థలాల్లో సంస్థ హెచ్చరిక బోర్డులు

నవతెలంగాణ-కొత్తగూడెం



నిర్మాణం అడ్డుకుని బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు

కొత్తగూడెంలో సింగరేణి సంస్థ ఖాళీ స్థలం కనిపిస్తే నాయకులు కబ్జాలు చేస్తున్నారు. ఎక్కడ ఖాళీ స్థలం దొరకని వారు ఏకంగా సింగరేణి క్వార్టర్స్‌నే ఆక్రమించుకుంటున్నారు. సింగరేణ సంస్థ వంద సంవత్సరాల లీజు ముగిసిన నేపధ్యంలో కొంత భాగం భూమిని సింగరేణి యాజమాన్యం ప్రభుత్వానికి అప్పగించిన నేపథ్యంలో అక్రమణకు గురవుతున్నట్లు తెలుస్తుంది. దీన్ని అదునుగా భావించి కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో ఎక్కడా చూసినా ఇదే పరిస్థితి కనిపిస్తుంది. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులే ఆక్రమణకు తెరతీశారని, ఏకంగా 176 జీవో కింద పట్టా కూడా చేయించుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. పట్టా అయిన వెంటనే అమ్మకాలు చేస్తున్నారు. ఇదే తరహాలో చుంచుపల్లి మండలంలోని బాబుక్యాంపులో చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌కు అనుకుని ఉన్న, ఖమ్మం ప్రధాన రహదారికి పక్కనే ఉన్న సింగరేణి క్వార్టర్‌ను ఉద్యోగి కబ్జాచేశారని యాజమాన్యానికి ఫిర్యాదు అందింది. దీంతో సింగరేణి ఎస్టేట్ విభాగం అధికారులు కబ్జాకు గురవుతున్న ప్రాంతాన్ని సందర్శించి అవాక్కయ్యారు. కార్మికుడి నివాసం ఉన్న ఇంటి భాగాన్ని కుదించి, మరో నిర్మాణానికి పూనుకున్నారు. గతంలో పక్కనే నిరుపయోగంగా ఉన్న సింగరేణి సంస్థ వినియోగించిన ఇంటిని సైతం కబ్జా చేశారని, దానికి పంచాయతీ నుండి ఇంటి నెంబర్ తీసుకున్నారని ఎస్టేట్ అధికారులు గుర్తించారు. సింగరేణిలో ఉద్యోగిగా చేస్తున్న కార్మిక సంఘం నాయకుడే ఆక్రమణకు పాల్పడుతున్నాడని ఎస్టేట్ అధికారులు గుర్తించారు. ఇదే తరహాలో కూలీ లైన్ రైతు బజార్ పరిధిలో ఉన్న సింగరేణి కాళీ స్థలాలను ఆక్రమిస్తున్నారు. అధికారులు రాజకీయ పార్టీల నాయకులు అసెంబ్లీ ఎన్నికల సందడిలో ఉంటే ఇదే అదునుగా భావించిన భూ కబ్జా మాఫియా బరితెగించి సింగరేణి ఆస్తులపై ఎగబడ్డారని జిల్లా కేంద్రంలో చర్చ నియాంశంగా మారింది. ఈ నిర్మాణాలపై ఆరా తీయగా ఇది సింగరేణి స్థలమని తెలియడంతో వెంటనే ఎస్టేట్ అధికారులు స్పందించి నిర్మాణ పనులను అడ్డుకోవడం జరిగింది. వెంటనే ఈ స్థలంలో సింగరేణి ఎస్టేట్ అధికారులు బోర్డులు ఏర్పాటు చేశారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

నవతెలంగాణ-నల్లబెల్లి

అనుమానాస్పద స్థితిలో ఓ వివాహిత మత్యువాత పడిన సంఘటన మండలంలోని రాంపూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. రాంపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పురం సారంగపాణి భార్య మౌనిక(30) అనుమాన స్పద స్థితిలో మతిచెందగా మద్యానికి బానిసై రోజు గొడవ పడుతూ ఉండేవాడని భార్యను భర్త చంపినట్లుగా గ్రామంలో చర్చించుకుంటున్నారు. ఏడు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్న మౌనిక కొంతకాలంగా సారంగపాణి మద్యానికి బానిసై తరచు గొడవలు చేసేవాడని స్థానికులు చర్చించుకుంటున్నారు. కాగా మౌనిక తల, మెడ భాగంలో గాయాలు ఉన్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. మౌనిక మతి పట్ల గ్రామంలో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి మతురాలు మౌనికకు ఒక పాప, బాబు ఉన్నారు. మౌనిక మతి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



చర్లపల్లి పాఠశాలను సందర్శించిన సిఎంఓ

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను సోమవారం హనుమకొండ జిల్లా సి ఎంఓ, ఐఈసిఓ రాధ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పాఠశాల పరిశుభ్రంగా ఉందని, ఆవరణ చాలా పరిశుభ్రంగా ఉందని మెచ్చుకున్నారు. రెండవ తరగతి విద్యార్థులను గణితముకు సంబంధించిన ప్రశ్నలు అడగగా వారు చక్కగా సమాధానమిచ్చారు. అదేవిధంగా ఒకటవ తరగతి విద్యార్థులను తెలుగులో సరళపదాలు బ్లాక్ బోర్డ్ పై వ్రాయగా అన్ని చక్కగా చదివారని అన్నారు. విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో పాఠశాల ఉపాధ్యాయుడు పోలంపల్లి విజేందర్ తన సాయి ట్రస్ట్, దాతల సహకారంతో ఇద్దరు విద్యా వాలంటీర్లను నియమించుకోవడాన్ని సీఎంఓ అభినందించారు. తన వంతు సహాయంగా తక్షణమే విద్యా వాలంటీర్లకు ఒక నెల జీతం 6 వేల (ఆరు వేల రూపాయలు) అకౌంట్ కు అందజేశారు. ఈ పాఠశాలకు ఇలాంటి సహాయం ఏదైనా తన వంతుగా తప్పక చేస్తానని మాటిచ్చారు. సెంటర్ ఐ సి ర్ సి విద్యార్థుల సామర్థ్యాలు పరీక్షించి సంతప్తి చెందారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అరటిపండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు విజేందర్, విద్యా వాలంటీర్లు బాబురావు, జ్యోతి, అంగన్వాడి టీచర్స్ సంధ్య, శ్రీ సాయి ట్రస్ట్ అధ్యక్షురాలు వేముల ప్రభావతి, ఐఆర్పి రమేష్ పాల్గొన్నారు.

ప్రజా తీర్పును గౌరవిస్తున్నా : మాజీ ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-పరకాల



ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయిన చల్లధర్మ రెడ్డి ప్రజా తీర్పును గౌరవిస్తున్నానని అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల అభివద్ధి కొరకు అహర్నిశలు కృషిచేసి 10ఏళ్లలో ఎంతో అభివృద్ధి చేశానన్నారు. ప్రజలకు ఎప్పుడు అందు బాటులో ఉండి కష్టసుఖాల్లో పాల్గొంటానని అన్నారు .అధికారులు ,కార్యకర్తలు ప్రజలు గౌరవించి సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. పరకాల ప్రజలకు నావల్ల ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన మనసు నచ్చుకున్న క్షమించగలరని కోరారు. నేనెప్పుడూ ప్రజా సేవకై పరకాల అభివద్ధి కొరకే శ్రమించానే తప్పఎప్పుడూ ఎలాంటి తప్పిదం చేయలేదని, ప్రజలను ఇబ్బందులకు గురి చేయలేదని అన్నారు .గెలుపు ఓటములు అనేది సహజమని అన్నారు. ప్రజలు ఏదినిర్ణయిస్తే అదే జరుగుతుంది అన్నారు. పరకాలని ఎంతో అభివృద్ధి చేయాలని వచ్చానని ఆమార్పే నేడుప్రజలకు ఎన్నడు గుర్తుండేలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మడికొండ శీను, సోదరామకృష్ణ, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లా, కడియంల గెలుపుతో సర్పంచ్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-వేలేరు



అభివృద్ధికి పనిచేసే నాయకులు పల్లా పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరిలని మండలంలోని మల్లికు దు ర్ల సర్పంచ్ గోదల రాజిరెడ్డి సోమవారం అన్నారు. జనగాం, స్టేషన్ ఘణపూర్ నియోజక వర్గాల్లో శాసనసభ ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్ రెడ్డి , కడియం శ్రీహరి వి జయం సాధించిన సందర్భంగా మల్లికుదుర్ల గ్రామ సర్పంచ్ గోదల రాజిరెడ్డి సతీసమేతంగా శ్రీగట్టు మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం ప్రత్యే క పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ గట్టు మల్లికార్జునస్వామి ఆశీస్సులు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డిలపై ఎల్లప్పుడూ ఉండాలని, వారు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయాలని అన్నారు. ఆ దేవుని ఆశీస్సులతో ఇంకా పై స్థాయికి వెళ్లాలని కోరుకుంటూ అభిషేకము, మొక్కుబడి జరిపించారు. వేలేరు మండల అభివద్ధికి నిత్యం కషిచేసే ఈ ఇద్దరు నాయకులు ఎన్నికల్లో గెలుపొందాలని మండల ప్రజలు నిత్యం కోరుకోవడం వల్లనే ఈ ప్రాంత ప్రజల ఇలవేల్పైన శ్రీ గట్టు మల్లికార్జునస్వామి ఆశీస్సులతో గెలుపొందారని, ఈ మండలాన్ని ఇంకా అభివృద్ధి చేసే విదంగా ఆయన ఆశీస్సులు ఈ ఇద్దరిపై ఉండాలని గట్టు మల్లన్నను ప్రార్థించారు.

దాస్యం ఓటమి స్వయంకృతాపరాధం

- **నమ్మిన వారే నట్టేట ముంచారు**

నవతెలంగాణ-హన్మకొండ

ఈసారి ఎన్నికల్లో వరంగల్ ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ ఖాతాలో కచ్చితంగా పడుతుందనుకున్న స్థానాల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ముందంజలో ఉంది. కానీ ఈసారి ఎలాగైనా గెలుస్తానని నమ్మకంతో ఉన్న దాస్యం వినయ్ భాస్కర్‌కు తన స్వయంకృతా పరాధంతో ఎదురుదెబ్బ తగిలింది. జిల్లాలో దాదాపు రెండు నెలల ముందుగానే కేసీఆర్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించడంతో తన ప్రచారాన్ని ప్రారంభించారు. గత ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డిపై 37 వేల పైచిలుకు మెజారిటీతో విజయం సాధించాడు. ఈ సారి అంతకన్న ఎక్కువ మెజారిటీ సాధించి విజయం సాధిస్తానని ధీమాగా ఉన్నారు. కాని దాస్యం గత ఎన్నికల్లో కూడా అంత సులభంగా విజయం సాధించలేదు ప్రత్యర్థుల బలహీనతే తన విజయానికి మార్గం సులువైంది. కానీ ఈసారి పకడ్బందీగా దాస్యంపై విజయం సాధించడానికి ప్రత్యర్థులు ఒకటయ్యారు. దానికి తోడు నియోజకవర్గం లోని ప్రజలు దాస్యంపై సదా భిప్రాయం ఉన్నా తన వెనుకాల ఉన్న నాయకులపై తీవ్రఆగ్రహంతో ఉన్నారు.



ప్రధానంగా కొందరు భూ కబ్జాదారులైన కార్పొరేటర్లు, మాజీ కార్పొరే టర్లు, కొందరు ద్వితీయ శ్రేణి నాయకులు ప్రజలపై తమ అధికార బలంతో విచ్చలవిడిగా దౌర్జన్యాలు చేస్తున్నారు వారిని కట్టడి చేయాలంటే దాస్యంను ఓడించక తప్పదు అనే అభిప్రాయానికి వచ్చారు.

ఈ విషయం తెలియని దాస్యం ఈసారి ఎన్నికల్లో కూడా వారిని నమ్మి ప్రచార బాధ్యతలు కూడా వారికే అప్పగించారు.దానికి తోడు తనకు తోడుగా ఉన్న వారిని విస్మరించి వెన్నుపోటు పొడిచే నాయకులకు కొన్ని కార్పొరేషన్లు కట్టబెట్టి నెత్తి మీద ఎక్కించుకున్నారు. ఇప్పుడు వారే వెన్నుపోటు పొడిచి పక్క పార్టీలోకి పోవడంతో దాస్యం దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు.

ఓడిపోయిన నాయకులకే అందలం...

గత కార్పొరేషన్ ఎన్నికల్లో కొందరు కార్పొరేటర్లు ప్రజాగ్రహంతో ఘోరంగా ఓడిపోయారు. కానీ దాస్యం గెలిచిన వారిని నిర్లక్ష్యం చేసి ఓడిపోయిన వారికి తన పర్యటనలో ప్రాధాన్యత ఇస్తూ ప్రజల్లో ఆగ్రహం రావడానికి కారణం అయ్యారు.

చివరికి తన స్వస్థలమైన వడ్డేపల్లి ప్రాంతాన్ని కూడా నిర్లక్ష్యం చేశారని చివరికి ఆ ప్రాంతానికి వెళ్ళినప్పుడు కూడా వడ్డేపల్లి చెందిన నాయకులను కాకుండా వేరే ప్రాంత నాయకులను తన వెంట తీసుకొని పోవడం స్థానికులకు ఆగ్రహం తెప్పించింది. జిల్లాలో ఒక అగ్రవర్ణాల కులసంఘ నాయకులంతా పార్టీలకు అతీతంగా ఒకటయ్యారని తెలిసి కూడా అదే సామాజిక వర్గానికి చెందిన ఒక ప్రధాన నాయకుని నమ్మి ప్రచార,తదితర బాధ్యతలు కూడా ఆయనకే అప్పగించడంతో అతనే వెన్నుపోటు పొడిచారని ప్రజలు గుస గుసలాడుకుంటున్నరు.

దాస్యం ఓటమితో కన్నీటి పర్యంతమైన అభిమానులు

ఆదివారం ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత దాస్యం ఓటమి జీర్ణించుకోలేక అనేకమంది దాస్యం అభిమానులు ముఖ్యంగా మహిళ కార్యకర్తలు ఆదివారం సాయత్రం హన్మకొండ బాలసముద్రం లోని బిఆర్ఎస్ కార్యాలయంలో కన్నీటి పర్యంతమయ్యారు.

ఉద్యమ అమరుడు శ్రీకాంతచారికి జోహార్లు

- **చక్రవర్తి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి**



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడుతున్న తరుణంలో ఇక తెలంగాణ రాదని మూడు కోట్ల తెలంగాణ ప్రజలు నిరాశలో ఉన్నప్పుడు చివరికి తన మరణం ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడుతుందని భావించిన అమరుడు శ్రీకాంతచారి వీరమరణం చరిత్రలో మరువ రాదని చక్రవర్తి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రం లోని చక్రవర్తి హాస్పిటల్లో తెలంగాణ ఉద్యమ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా చక్రవర్తి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తరుణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు చురకైన పాత్ర పోషించారని అలాంటి తరుణంలో ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల చైతన్యంతో ఎన్నో ఆంక్షలు అధిగమించి పోరాటాన్ని ఉదతం చేసిన నాటి ఉద్యమ స్ఫూర్తిని ప్రతిఒక్కరు స్మరించుకోవాలని తెలంగాణ రాష్ట్రం సాధించాలంటే తన ప్రాణార్పనే ప్రధానమని భావించి అమరుడైన శ్రీకాంతాచారిని ప్రభుత్వం మరవడం బాధాకరమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యమకారులపై లాఠీచార్జీలు, నిర్బంధాలు అరెస్టులు చేసి ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలో భాగంగా శ్రీకాంతాచారి తన మరణంతో నైనా నాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ స్పందించి తెలంగాణ ప్రకటిస్తుందనే సంకల్పంతో వీరమరణం పొందాడని ఆయన గుర్తు చేశారు. నేడు తెలంగాణ సాధించుకున్న తరుణంలో ప్రభుత్వం శ్రీకాంతాచారి త్యాగాన్ని విస్మరించిందని దీనిని ఎవరు విశ్వసించరని ఆయన ఆవేదనవ్యక్తం చేశారు. తాను కన్నకలలను సాకారం చేసిన సందర్భాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తెలంగాణ సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమకారుల్నివారి త్యాగాలను మరిచిపోవద్దని ఆయన సూచించారు. ఇప్పటికైనా ప్రభుత్వమే డిసెంబర్ మూడో తేదీన శ్రీకాంతాచారి వర్ధంతిని అధికారికంగా నిర్వహించి కాంస్య విగ్రహాన్ని నెలకొల్పాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో డాక్టర్ ఏవి మోహన్ రెడ్డి, డాక్టర్ తిరుపతి, సిబ్బంది అక్షయ్, నాగరాజు, హరికష్ణ, ఠాగూర్, దేశ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను ప్రేమతో ఆదరించాలి : ప్రధాన న్యాయమూర్తి కె.రాధాదేవి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

దివ్యాంగులనందరికీ ప్రేమ, ఆప్యాయలతో ప్రతి ఒక్కరు ఆదరించాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.రాధాదేవి అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని వరంగల్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్ సోమవారం వరంగల్ న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో మానసిక వికలాంగుల, దివ్యాంగుల, బధిరుల ఆశ్రమ, పాఠశాలల యాజమాన్యం, సిబ్బందికి సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ప్రధానన్యాయమూర్తి కె. రాధాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ దివ్యాంగుల బాగోగులు చూసే సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగుల సంస్థలకు న్యాయ సేవ అధికార సంస్థలు ఎల్లపుడూ అండగా ఉంటాయని హామీ ఇచ్చారు. మానసిక దివ్యాంగులను చేరదీయాలని, వారిని ఆప్యాయతతో ఆదరించాలని ఈ సందర్భంగా కోరారు. ఎటువంటి న్యాయ పరమైన సలహాలకైననూ, న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించి, న్యాయ సలహాలు, సూచనలు పొందవలసిందిగా సూచించారు. ఛాలెంజ్డ్ పీపుల్‌కిసేవ చేయడం అదృష్టంగా భావించాలని, వారితో ఎంతో ఓర్పుగా వ్యవహరించాలని తెలిపారు. ఛాలెంజ్డ్ పీపుల్‌కి నిరంతరం సేవలందిస్తున్న నిర్వాహకులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో మానసిక దివ్యాంగులు అంటే చిన్న చూపు, హేలనచేసే భావన ఉండకూడదు అని, సమాజంలో సమాన హోదా, గౌరవ, మర్యాదలు పొందేలా కృషి చేయాలని తెలిపారు. ఎన్ని ఏళ్ళు గడిచిన వారింకా చిన్న పిల్లలేనని, స్వతహాగా తినలేని, తాగలేని, ఏ పని చేయ లేనివారిని చేరదీసి, వారికి సకల సేవలు అందిస్తూ కంటికి రెప్పలా చూసుకుంటున్న సిబ్బందికి, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగులను ఉత్తేజ పరచడానికి, వారిని చైతన్య పరచడానికి వారిని నిత్యం ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయి కుమార్, రిటైర్డ్‌ప్రొఫెసర్ పద్మ, క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ పాండు, డాక్టర్ అనితరెడ్డి, వివిధ మనోవికాస కేం ద్రాల నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
4
మంగళవారం | డిసెంబర్ 05, 2023 | www.navatelangana.com

అదుపు తప్పి లారీ బోల్తాపడి ఒకరు మృతి



నవతెలంగాణ-రాయపర్తి

వరిధాన్యం లోడ్‌తో వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడడంతో ఒకరు మతి చెందిన ఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక ఎస్సై దేశిని విజయ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం రెబ్బనపల్లి గ్రామం నుండి మిర్యాలగూడ వెళ్తున్న వరిధాన్యం లోడు లారీ మార్గమధ్యలో మండల కేంద్రం శివారు కెసీఆర్ కాలనీ వద్ద వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై బోల్తాపడడంతో లారీ డ్రైవర్ అజ్మతుల్లా ఖాన్ లారీ కిందపడి అక్కడికి అక్కడే మృతి చెందినట్లు వివరించారు. మృతునికి భార్య తజాన్నిసాబేగం, ఒక కుమారుడు ఉన్నారు. డ్రైవర్ మృతదేహం లారీ కింద చిక్కుకుపోవడంతో ఎస్సై క్రేన్ సహాయంతో మతి దేహాన్ని వెలికి తీశారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తానని తెలిపారు.

ఎన్నికల సామాగ్రికి భద్రత ఏర్పాట్లు

- **వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య**



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల సామాగ్రికి పటిష్ట భద్రత కల్పించినట్లు వరంగల్ జిల్లాఎన్నికల అధికారి,కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.సోమవారం వరంగల్ జిల్లా పరిధిలో గల వ రంగల్ (తూర్పు), నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లతో పాటు ఎన్నికల సంబంధ పేపర్‌లు (సామాగ్రి) కౌంటింగ్ ముగిసిన అనంతరం రిటర్నింగ్ అధికారుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించి ఎనుమాముల మార్కెట్ లో గల జిల్లా వేర్‌హౌజ్ గోడౌన్ నంబర్ 17లో భద్రతపరచి, సీల్ వేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల మెటీరియల్‌ను 45రోజుల పాటు ఎ న్నికల పిటిషన్ గడువు ముగిసే వరకు పటిష్ట భద్రతలో నిత్యం పర్యవేక్షణలో ఉంచడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్‌ఓలు అశ్విని తానాజీవాకడే, షేక్ రిజవాన్ బాషా, కృష్ణవేణి, ఏఆర్‌ఓలు నాగేశ్వర్ రావు, విశ్వ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంగెంలో కారు జోరుకు బ్రేక్‌లు ?



- **అనూహ్యంగా హస్తానికి మెజారిటీ**
- **బెడిసి కొట్టిన ఒంటెద్దు పోకడ...**

నవతెలంగాణ-సంగెం

సంగెం మండలంలో కారుకు బ్రేక్ పడింది. పరకాల నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గత రెండు ఎన్నికల్లో భారీ మెజార్టీ ఇచ్చినా తాజా ఎన్నికల్లో సీన్ రివర్స్‌అయింది. పోలైన ఓట్లలో కాంగ్రెస్‌కు 13,537, బీఆర్ఎస్‌కు 12817, బీజేపీకి 6151 ఓట్లు పడ్డాయి. దీంతో కాంగ్రెస్ 720 మెజారిటీతో ముందజలో నిలిచింది. కనీవినీ ఎరుగని రీతిలో బిజెపి కాళీ ప్రసాదరావు మండలంలో 6151 ఓట్లను కైవసం చేసుకున్నారు. ఇది ధర్మారెడ్డికి ప్రతికూలంగా మారింది.గతంలో బీజేపీకి ఉన్న ఓటింగ్ శాతాన్ని గణనీయంగా పెంచుకొని దీటుగా పోటీ ఇవ్వడానికి ప్రయత్నించింది. దీంతో బీఆర్ఎస్ దూకుడుకు కళ్లెం వేసినట్టుఅయింది.గతంలో హుజురాబాద్ ఉపఎన్నికల్లో ఈటెల రాజేందర్ ను ఓడించడానికి ధర్మారెడ్డి పని చేయడం వల్ల కోపంతో ఎన్నికల అనంతరం ఈటెల చల్లాపై ఛాలెంజ్ చేశారు.

ఏ విధంగా నైనా నిన్ను ఓడిస్తానని శపథాన్ని నిజం చేసినట్టయింది. ఎన్నికల సమయం నాటికి పరకాల బిజెపి ఇంచార్జిగా ఉన్న పెసరు విజయచందర్ రెడ్డి ని కాదని కొత్తగా కాళీ ప్రసాదరావుకు అవకాశం కల్పించారు.

బిజెపికి ఎక్కువ క్యాడర్ లేకపోయినప్పటికీ ఎన్నికల సమయానికి అనూహ్యంగా పుంజుకొని త్రిముఖ పోటీలో ఉండే ప్రయత్నంలో బీఆర్ఎస్‌ను దెబ్బతీసింది. గ్రామాలలో ఏ బూత్‌లో చూసిన ఊహించిన దాని కంటే బీజేపీ ఓట్లశాతాన్ని పెంచుకుంది.దీంతో కారుకు బ్రేకులు పడ్డాయి.

బెడిసి కొట్టిన ఒంటెద్దు పోకడ...

బీఆర్ఎస్ ఒంటెద్దు పోకడలతో క్రిందిస్థాయి కార్యకర్తలు అసంతప్తిలోపడి ఈ ఎన్నికల్లో పట్టుదలలతో పనిచేయలేదనేది ప్రచారంలో ఉంది.కనీసం మాజీ ఎమ్మెల్యే చల్లాకు తమ గోడు వెల్లబోసుకుందామంటే అవకాశం ఇవ్వకుండా జిల్లాస్థాయి నాయకులు అడ్డు తగిలేవారని కార్యకర్తలు పలు సందర్భాల్లో వాపోయారు. దాంతో కష్టపడి పని చేసినప్పటికీ ఇష్టపడి తమ వంతు బాధ్యతను నిర్వర్తించలేదని తేటతెల్లమైంది. ప్రభుత్వం సాధ్యం కానీ సంక్షేమ పథకాల హామీతో ప్రజలలో వ్యతిరేక భావాలు పెంపొంది, ఓటుతో తమ వ్యతిరేకతను వెలుబుచ్చారు.

ఏవీవీలో పోతన జయంతి వేడుకలు

నవతెలంగాణ-మట్టెవాడ



వరంగల్ నగరం లోని ఏవీవీ కళాశాలలో భక్తిశ్రద్ధలతో పోతన జయంతి వేడుకలు సోమవారం జరిగాయి. పద్య పఠన పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించినవి. ఈ కార్యక్రమన్నీ ఉద్దేశించి ఏవీవీ జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పిఎల్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ కలియుగ మానవుడు తరించిపోవాలంటే భాగవతమే ఏకైక సాధనమని ప్రారబ్ధ కర్మలను తొలగించి ముక్తిని పొందుటకు ఉపకరించే గ్రంథరాజమని అన్నారు. ముఖ్యఅతిథి శ్రీమాన్ సముద్రాల శఠకొ పాచార్య తమ సందేశంలో భాగవత కథ ప్రారంభము ముఖ్యమైన ఘట్టములు వివరించా రు. డిగ్రీ పీజీ కళాశాలల ప్రిన్సిపాల్‌బి.వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ భుజయేందర్ రెడ్డిలు మాట్లాడుతూ గత 60 ఏళ్లుగా పాఠశాల విద్యార్థులకు భాగవత పద్య పఠన పోటీలు నిర్వహిస్తూ బాల్యము నుండే పిల్లలలో ఆధ్యాత్మిక స్పృహను కలిగిస్తు న్నామన్నారు. ఆచార్య చందాకాంతయ్య శ్రేష్ఠి, ఆలోచనలతో ప్రారంభమైన పోతన జయంతి వేడుకలు మన ఏవివి కళాశాలలోనే వైభవంగా నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఏవివి విద్యాసంస్థల కార్యదర్శి కరస్పాండెంట్ డాక్టర్ చందా విజయకుమార్, శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, పాలకవర్గ సభ్యులు ఏవీవీ విద్యాసంస్థల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నియంతృత్వ విధానాలే ప్రభుత్వ పతనానికి నాంది : ఎన్డీ



నవతెలంగాణ-మట్టెవాడ

కేసీఆర్ ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా అనుసరించిన నియంతృత్వ, అప్రజాస్వామిక విధానాల వల్లనే ఓడిపోయిందని సీపీఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ జిల్లా నాయకులు ఆరెల్లి కృష్ణ అన్నారు. సోమవారం న్యూ డెమొక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షతన ఏకశిలానగర్‌లో జరిగిన ఎన్నికల సమీక్ష కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ జిల్లా నాయకులు ఆరెల్లి కృష్ణ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరించిందని గత ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయనందువల్ల తర్వాత తాను తెచ్చిన జనాకర్షణ పథకా లు పార్టీ నాయకులు కార్యకర్తలకే దక్కడం వల్ల ప్రశ్నించిన ప్రజాస్వామిక, ప్రజా సంఘాల నాయకులపై అక్రమ కేసులు బనాయించినందువల్లనే బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రజలు తీర్పునిచ్చారని ఆయన అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం వింతేమీకాదని ప్రజల తీర్పుకు అనుగుణంగా పార్టీ ప్రకటించిన ఆరు పథకాలు అమలు చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ కాంగ్రెస్ పార్టీని కోరారు.

మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కు లకు భంగం కలగకుండా చూడాలని గత ప్రభుత్వం ప్రజాసంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని రాబోవు ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు నాయకులు ఎర్ర జయబాబు, సాంబయ్య, హరిబాబు, న్యూ డెమొక్రసీ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ అధికారుల పైశాచికం...

- **నిబంధనలను తుంగలో తొక్కుతున్న అధికారులు**
- **ఉక్కుపాదం కింద నలిగిపోతున్న సామాన్యులు**

నవతెలంగాణ-రాయపర్తి

ఎక్సైజ్ శాఖ అధికారుల పైశాచిక వ్యవహారాలు రాచరికపు వ్యవస్థను తలపించే విధంగా ఉన్నాయి అని స్థానిక ప్రజలు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. దానికి సోమవారం ఎక్సైజ్‌శాఖ వాహనంకు ద్విచక్ర వాహనంకట్టి ఈడ్చుకొని వెళ్తున్న దశ్యం ప్రత్యక్ష సాక్ష్యం గా నిలిచింది. మండల కేంద్రం నుండి వరంగల్-ఖమ్మం జాతీయరహదారి మీదుగా ద్విచక్ర వాహనాన్ని ఎక్సైజ్ శాఖ వాహనం వెనుక భాగానికి 6 ఫీట్ల దూరం ఉండే విధంగా తాడుతోకట్టగా ద్విచక్ర వాహనంపై ఒక యువకుడు కూర్చున్నాడు. ముందు ఎక్సైజ్‌శాఖ వాహనం వెళ్తుండగా వెనకాల ద్విచక్ర వాహనంపై కూర్చు న్న యువకుడు హ్యాండిల్ కంట్రోల్ చేస్తూ వెళ్లాడు. ఎక్సైజ్ శాఖ వాహనం ఇతర వాహనాలను ఓవర్టేక్ చేసే సమయంలో బైకుపై కూర్చున్న యువకుడు భయభ్రాంతులకు గురయ్యాడు. బైకు పై కూర్చున్న యువకుడికి హెల్మెట్ లేకపోవడం గమనార్హం.. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఎక్సైజ్ అధికారులు రాచరికంగా వ్యవహరించడం సరికాదంటున్నారు స్థానికులు. బైకును తాడుతోకట్టుకొని తీసుకువెళ్తుండగా యువకుడు స్థానికులను, ఇతర వాహనదారులను చూసి మానసికంగా ఇబ్బందిపడిన తీరువర్ణనాతీతంగా ఉంది.



వాహనానికి వాహనం మధ్యలో సుమారు 25 మీటర్ల దూరాన్ని పాటించాలని రోడ్డు రవాణాశాఖ అధికారులు తెలుపుతున్నప్పటికీ పాటించవలసిన ప్రభుత్వ అధికారులే ఆరు సీట్ల దూరం ఉండే విధంగా తాడును బైకుకుకట్టుకొని సుమారు ఎనిమిది కిలోమీటర్లు జాతీయ రహదారిపై లాక్కువెళ్లడం జరిగింది. తప్పు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలి, శిక్షించాలి కానీ ఇలాంటి అజ్ఞానపు పనులు చేయడం సరైనచర్య కాదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఘటనకు పాల్పడిన ఎక్సైజ్‌శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ ఘటన వివరాల గురించి 'నవతెలంగాణ' వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐని వివరాలు అడుగగా ఎస్సై రైడ్‌కు వె ళ్లిందని నాకు వివరాలు తెలియవని సమాధానమిచ్చా రు.ఎస్సైకి ఫోన్‌చేయగా స్పందించక పోవడం శోచనీయం.

నవతెలంగాణ
జనగామ
మంగళవారం | డిసెంబర్ 5, 2023 | www.navatelangana.com

ప్రపంచ సాహిత్య కళా ఉత్సవాలకు అంకాల సోమయ్యకు ఆహ్వానం



నవతెలంగాణ-దేవరుప్పుల

ఐఎస్ఓ గుర్తింపు పొంది ,ఇరవై ఒక్క ప్రపంచ రికార్డులను సాధించిన సాహిత్య శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో ఈ నెల ఆంధ్రప్రదేశ్ లో జరుగనున్నాయి.ఈ నెల 16,17 తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ,బుద్దాల కన్వెన్షన్ లో జరిగే ప్రపంచ సాహిత్య ఉత్సవాలకు మండల కేంద్రంకు చెందిన ప్రముఖ రచయిత ,తెలుగు గ్రామ ఉపన్యాసకుడు ,సామాజిక కవి అంకాల సోమయ్యకు ఆహ్వానించారు. గతంలో తిరుపతిలో జరిగిన సాహిత్య బ్రహ్మోత్సవంలో పాల్గొని ప్రపంచ రికార్డు సాధించడం జరిగిందన్నారు.

స్టేషన్‌ఘనపూర్ ఫలితాలు... లెక్క తప్పిందెక్కడా..?

- అంచనాల తారుమారుపై పార్టీల పోస్టుమార్టం
- భారీ మెజారిటీ వస్తుందనుకున్న బీఆర్ఎ
- గెలుస్తామనుకున్న కాంగ్రెస్‌కు ఓటమి
- తాయిలల్లో తప్పినందుకేనా ఈ పొరపాటు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

స్టేషన్‌ఘనపూర్ శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు గెలుపు కోసం, ఎన్నికల్లో అనుకున్నట్లుగా మెజారిటీ రాలేదని, రావాల్సిన ఓట్లు పడలేదంటూ, విజయం సాధించిన పార్టీతో పాటుగా, అపజయపాలైన కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఈ ప్రక్రియలో లెక్క ఎక్కడ తప్పింది.. ఓట్లు ఎందుకు తారు మారయ్యాయి.. అన్న విషయంపై ప్రధాన పార్టీలు పోస్ట్ మార్టం చేస్తున్నాయి. భారీ మెజారిటీ వస్తుందని బీఆర్ఎస్... తప్పకుండా కాంగ్రెస్ మహిళా సెంటిమెంట్ పనిచేస్తుందని... ఈ సారి ఎలాగైనా గెలుపు తమదేనని కాంగ్రెస్ భావించినప్పటికీ ..వారి అంచనాలను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు తారుమారు చేశారు. భారీ మెజారిటీ అంచనా వేసుకున్న బీఆర్ఎస్ ముఖ్యంగా అధికారపార్టీ నేతలే లక్షకు పైగా మెజారిటీ వస్తుందని అంచనా వేసుకున్నారు. పలు మండలాల్లోనూ ఆదిపత్యంలోనే ఉన్నప్పటికీ...కొద్దో గొప్పో అక్కడక్కడా.. తక్కువ మెజారిటీ రావడానికి గల కారణాలపై ఆరా తీస్తుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాటుతో ఒక్కసారిగా నియోజకవర్గంలో గులాబీ పార్టీ గెలుస్తుందనే గాలి వీచినప్పటికీ... ఆశించినంత మెజారిటీ రాకపోవడం, పోలింగ్ తేదీ చివరి వరకు నియోజకవర్గంలో అన్ని విధాల ప్రచారం సమావేశాలు భారీగా ఆపార్టీ అభ్యర్థి నిర్వహించారు. ఇటు కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించినప్పటికీ, నామినేషన్ మొదలుకొని ప్రచారం గతం కంటే ఎక్కువగా చేసినప్పటికీ, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ లాంటి అగ్రనాయకులు నియోజకవర్గంలో ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ఏ మండలంలో.. ఎందుకు మెజారిటీ తగ్గిందన్న అంశంపై దృష్టి సారిస్తున్నారు.

గెలుస్తామనుకున్న కాంగ్రెస్ పార్టీ..?

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్లతోనైనా గెలుస్తామని భావించింది. రచ్చబండ పేరుతో బీఆర్ఎస్ పార్టీని, స్థానిక బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని టార్గెట్ చేసి మరీ ప్రచారం చేశారు. ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు సర్వశక్తులు ఒడ్డారు. ఏ ఒక్క అవకాశం కూడా వదులుకోలేదు. ఇదిలావుండగా రఘునాథపల్లి, లింగాలఘన్‌పూర్, జాఫర్‌ఘడ్ మండలాలు కాంగ్రెస్ పార్టీకి కొద్దిగా లీడ్ ఇచ్చాయని, ధర్మసాగర్ మండల పరిధిలో పూర్తిగా దెబ్బతీసిందని ఎన్నికల లెక్కలు చెబుతున్నాయి. ధర్మసాగర్, జాఫర్‌ఘడ్ మండలాలు కొద్దిగా తక్కువ ఓట్లు వచ్చాయని అంచనా. కేవలం 7 వేలకు పైచిలుకు ఓట్ల తేడాతో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. ఈ నేపథ్యంలో ఎక్కడ పొరపాటు జరిగిందన్న విశ్లేషణలో పడింది. కాంగ్రెస్ పార్టీ ఇరవై ఒక్క రౌండ్ల ఓట్ల లెక్కింపులో పదో రౌండ్‌లో 4ఓట్లు, 13వ రౌండ్ లో 538, 14వ రౌండ్ లో 775, 16వ రౌండ్‌లో 150, 17వ రౌండ్‌లో 377, 18వ రౌండ్‌లో 240, 19వ రౌండ్‌లో 89, 20వ రౌండ్ లో 535తీవ్ర పోటీ ఇచ్చింది. మొదటగా మరి కొద్ది రౌండ్లలో ఇలాగే ఆధిక్యత కొనసాగితే బయటపడేదని పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. మిగిలిన పోలింగ్ బూతుల పరిధిలో పార్టీ ప్రచారం ఓటర్లను ప్రభావితం చేయడంలో వైఫల్యాలను అంచనా వేసుకునే పనిలో పడింది.

వైఫల్యాలే కారణమా..?

కాంగ్రెస్ పార్టీ ప్రచార వైఫల్యం వల్లే ఓట్లు తగ్గాయన్న భావనలో ఉంది. బీఆర్ఎస్ ప్రచారంలోనూ అన్ని వర్గాల ఓటర్లను ప్రభావితం చేయడంలోనూ ప్రత్యేక ఒరవడిలో పోటీపడ్డాయి. కాంగ్రెస్ కూడా అదే స్థాయిలో పోటీపడ్డ పరిస్థితి.దీంతో చివరి దశలో పోలింగ్ కు ముందు రోజు ఓటర్లను ప్రభావితం చేసే డబ్బు పంపిణీ, ప్రచారం విషయంలో వెనుకంజ వేసిందని వార్తలు గుప్పు మంటున్నాయి. ఇందుకు కారణం కింది స్థాయి నాయకుల తీరే ప్రధానంగా ఉందని ప్రజలు అంటున్నారు. భారీ మెజారిటీతో గెలవాల్సినా కాంగ్రెస్ పార్టీ చివరి వరకు పోరాడి కేవలం 7779 ఓట్లతో ఓడిపోవడం అనేది ఆ పార్టీ శ్రేణులను కలచి వేస్తోంది. ఈ లెక్కన స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ బాగానే ఉందన్న విషయం నిరూపితమైంది. భవిష్యత్తులో ఇలాంటి తప్పులు సరి చేసుకుంటే ఖచ్చితంగా పాగా వేయడం ఖాయమని తెలుస్తోంది.

కడియం శ్రీహరిని కలిసిన సోషల్ మీడియా ఇంచార్జి

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో సోమవారం కడియం సోషల్ మీడియా ఇంచార్జ్ గొరిగే రాజు పుట్టినరోజు రోజు సందర్భంగా నాయకులు స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి కడియం ఫౌండేషన్ చైర్మన్ కావ్య-నజీర్ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల ఘన్పూర్ కడియం యువసేన మండలం అధ్యక్షులు కొమ్మరాజుల నర్సింహులు, నియోజకవర్గం కడియం సోషల్ మీడియా టీమ్ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా : ఎమ్మెల్సీ కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉండి, సేవ చేస్తానని, నీతి, నిజాయితీ, తన పనితీరుతో నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. సోమవారం నియోజక వర్గ కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనను ఆదరించి జరిగిన ఎన్నికల్లో గెలిపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో రాను న్న, ఇచ్చిన హామీలు స్వశక్తితో సాధిస్తానని ధీమా వ్యక్తంచేశారు. మున్సిపాలిటీ ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి జీఓ లను తప్పక అమలు అవుతాయని హామీ ఇచ్చారు. ముఖ్యంగా స్వపక్షంలోనే విపక్షాన్ని చవిచూసానని, మెజార్టీ అభిప్రాయం ప్రజలదని, వారి తీర్పును శిరసావహిస్తూ, ప్రజలకు సేవ చేసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి, రాష్ట్ర రైస్ మిల్లర్ల ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, ఏనుగుల రాకేష్ రెడ్డి, మాదాసు వెంకన్న, జెడ్పీటీసీ అజయ్, చాడ సరిత, సీనియర్ నాయకులు ఎర్రోళ్ల కుమార్, యాదగిరి, బాలరాజు పాల్గొన్నారు.

యశస్వినికి మంత్రి పదవి దక్కేనా..?

నవతెలంగాణ-పాలకుర్తి

అపార అనుభవం ఉన్న 67 ఏళ్ల రాజకీయ ఉద్దండుడు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును, 26 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి ఘోర పరాజయం చేయడంతో రాష్ట్రంలో ఏర్పడనున్న కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రివర్గంలో అవకాశం దక్కుతుందా..? అనే ప్రచారం జరుగుతుంది. 1982లో రాజకీయ రంగ ప్రవేశం చేసిన ఎర్రబెల్లి దయాకర్ రావు 1983లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా టిడిపి నుండి పోటీ చేసి ఓటమిని చవిచూశారు. ఆ తర్వాత జరిగిన సాధారణ పార్లమెంటు ఎన్నికల్లో వరుస విజయాలతో అగ్రభాగాన నిలిచారు. 2018 ఎన్నికల్లో సుమారు 53 వేల మెజారిటీతో గెలిచిన దయాకర్ రావు రాష్ట్ర మంత్రివర్గంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. పూర్వపు చెన్నూరుతో పాటు ప్రస్తుత పాలకుర్తి నియోజకవర్గం ఏర్పడిన నాటినుండి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురకపోవడంతో 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యశస్విని రెడ్డి పోటీ చేసి ఎర్రబెల్లి దయాకర్ రావును చిత్తుచిత్తుగా ఓడించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేశారు. పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడంతో పాటు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పనిచేసిన దయాకర్ రావు మట్టి కరిపించిన మామిడాల యశస్విని రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు. కేవలం 30 రోజుల్లోనే చరిత్రను తిరగరాసి పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేసిన యశస్విని రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని పాలకుర్తి ప్రాంత ప్రజలు కోరుచున్నారు. యశస్విని రెడ్డికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పిస్తే విద్యాశాఖ మంత్రిగా అవకాశం ఇస్తారని గుసగుసలు జరుగుతున్నాయి. రాష్ట్రంలోనే పాలకుర్తి ప్రాంతానికి ప్రత్యేక చరిత్ర ఉందని, పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాలకుర్తి పై ప్రత్యేక దృష్టి పెట్టారు. పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడంతో పాటు రాజకీయ ఉద్దండున్ని కూటమిపాలు చేసిన యశస్విని రెడ్డికి మంత్రివర్గంలో అవకాశం కల్పిస్తారేమోనని ధీమాలో పాలకుర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ ఒకటి రెండు రోజుల్లో జరిగే మంత్రివర్గ విస్తరణలో ఎవరికి చోటు దక్కుతుందో వేచి చూడాలి.

సోనియాగాంధీ రుణం తీర్చుకున్న పాలకుర్తి ప్రజలు

తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణాన్ని పాలకుర్తి ప్రజలు తీర్చుకున్నారని, రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరాగానే కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావులతో కలిసి ఆయన మాట్లాడుతూ 2023 సాధారణ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి తిరుగులేని శక్తిగా ఎదిగి విజయం సాధించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవడంతో బాధ్యత పెరిగిందని, ప్రజలకు సేవ చేసే అవకాశం లభించిందని, మండల నాయకులు ప్రజాప్రతినిధులు



సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. పాలకుర్తితో పాటు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరిపి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనుముల మల్లారెడ్డి, పోగు శ్రీనివాస్, చిలువేరు కృష్ణమూర్తి, గంగు కృష్ణమూర్తి, అడ్డూరి రవీందర్ రావు, కమ్మగాని నాగన్న, జలగం కుమార్, గడ్డం యాక సోమయ్య, బండిపెల్లి మనమ్మ, లోనే శ్రీనివాస్, కారుపోతుల శ్రీనివాస్, పసులాది వెంకటేష్, గంగు నవీన్, లావుడియా భాస్కర్ నాయక్, మాదాసు హరీష్, గాదపాక భాస్కర్, ముస్కు మహేందర్ రెడ్డి తోపాటు సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల ప్రజలకు కృతజ్ఞతలు.

దేవరుప్పుల : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డిని గెలుపునకు ఆశీర్వదించిన మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ళ చరిత్రలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్‌కి పట్టం కట్టినందుకు కృతజ్ఞతలు తెలిపి తెలంగాణ రాష్ట్ర తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి అమరుడైన రోజునే తెలంగాణలో కాంగ్రెస్‌కి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను ప్రతి గడపగడపకు అందజేస్తామని, రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఐదు వందలకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అందేలా, బిఆర్ఎస్ నాయకుల అరాచకాలు,అక్రమాలు, ఇసుక దందాలు, దౌర్జన్యాలు ఇక సాగవన్నారు. బడుగు, బలహీన వర్గాల పేద ప్రజలకే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాలు అందేలా లబ్ధిదారులను ఎంపిక చేసి యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందేలా చేస్తామని, మా నాయకురాలు కానీ, మేముగానీ, మా కార్యకర్తలు కానీ దోచుకోడానికి, దాచుకోవడానికి కాదని, అధికారులను బెదిరించడం, పాత్రికేయులపై దౌర్జన్యం చేయడం నీచమైన పని కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ చేయదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్ నాయక్, బిసి సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్,పెద్దమడూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు రుద్రోజు పురుషోత్తం,ధర్మ గడ్డ తండా అధ్యక్షుడు యాదగిరి, సీనియర్ నాయకులు మాసంపల్లి మహేందర్ ధరావత్ శీను,రెడ్డి రాజుల రమేష్,సుడిగాల నరేష్,పెద్ది శ్రీను, ఉప్పుల ప్రకాష్, కొంగరి ఉమేష్, చింత నిఖిల్, కడారి అంజయ్య, బట్ట అబ్బయ్య, బోనగిరి భాస్కర్, రాజేందర్, జాటోతు వీరా నాయక్, కత్తుల పవన్ కుమార్, బాషిపాక అనిల్, చింత ఉపేందర్ పాల్గొన్నారు.

ప్రజా తీర్పు శిరసా వహిస్తాం

- స్టేషన్‌ఘన్పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్

స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును శిరిసా వహిస్తున్నామని స్టేషన్‌న్పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు రాష్ట్రంలో ప్రజలకు అందేలా చూస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధైర్య పడవద్దు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉందన్నారు. పద్ధతి పార్టీలు కాంగ్రెస్ నాయకులను భయభ్రాంతులకు గురిచేసి ఓట్ల దండుకున్నారని తెలియజేశారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. నియోజవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా తోడుపడతామని తెలియజేశారు. ఎంత పెద్ద మధ్యలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓట్లు వేసిన ప్రజలకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, మాజీ ఎంపీపీ కట్ట మనోజ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నూకల ఐలయ్య, యువ నాయకుడు తాటికాయల రాజేందర్, మైనార్టీ నాయకులు ముక్తార్ అలీ, ఎంపీటీసీ లు సంధ్య శ్రీనివాస్, రజిత యాకయ్య, మాజీ మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి, మంచాల అనిల్, రదపాక రాజ్ కుమార్, అజయ్, రొడ్డ రాజు, భాష బోయిన సుధాకం పాల్గొన్నారు.

కడియంను కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దు..?

- జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కడియం శ్రీహరిని కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవద్దని జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి అధిష్టానంకు విజ్ఞప్తి చేశారు.నియోజక వర్గ కేంద్రంలో డా. బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఎదుట విలేకరులతో మాట్లాడారు. దళితులకు దళిత బంధు ఇప్పిస్తానని ఆ పార్టీ నాయకులు చెప్పారని, తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన తదుపరి ఆరు నెలల్లో వంద పడకల ఆసుపత్రి, మున్సిపాలిటీ ఏర్పాటు చేస్తానన్న మాటలు నిలుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గద్దల అనిల్, సింగపురం ఆదాం, జీడి కొర్నేల్, మంద దినాకర్ పాల్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
6
మహబూబాబాద్
మంగళవారం | డిసెంబర్ 05, 2023 | www.navatelangana.com

ఇల్లందు చరిత్రను తిరగరాసిన ప్రజల తీర్పు

నవతెలంగాణ-బయ్యారం

గత 40 సంవత్సరాలుగా క్రమంగా వస్తున్న చరిత్రను ప్రజల తీర్పు తిరగరాసింది. ప్రతిసారి ఇల్లందు నియోజకవర్గంలో ఓ పార్టీ ఎమ్మెల్యేగా గెలిస్తే రాష్ట్రంలో మరో పార్టీ అధికారంలోకి రావడం అనేది గత 40 సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తుంది. ఈ ఆనవాయితీని తెలంగాణ ప్రజల తీర్పు రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో తిరగరాశారు. ఇల్లందు నియోజకవర్గంలో భారీ మెజారిటీతో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య గెలుపొందగా రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో క్రమంగా వస్తున్న ఇల్లందు చరిత్రను ప్రజల తీర్పుతో తిరగరాశారు. ఇటు నియోజకవర్గంలో అటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత జరిగిన ఎన్నికలలో ఐదు సార్లు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నుంచి గుమ్మడి నరసయ్య గెలుపొందగా, టిడిపి నుంచి ఒకసారి ఊకే అబ్బయ్య, కాంగ్రెస్ నుంచి వరుసగా రెండు సార్లు కోరం కనకయ్య, భానోత్ హరిప్రియ గెలుపొందారు.

వీరు గొలుపొందిన ప్రతిసారి నియోజకవర్గంలో ఒక పార్టీ ఎమ్మెల్యే గెలిస్తే రాష్ట్రంలో మాత్రం మరో పార్టీ అధికారంలోకి రావడం జరిగింది. ఈ విధంగా వస్తున్న ఆనవాయితీని ప్రజల తీర్పు తిరగరాసి నియోజకవర్గంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ అధికారంలోకి రావడం జరిగింది. దీంతో నియోజకవర్గ, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మానుకోటలో భూకబ్జాలు వెలికి తీయాలి

- ప్రభుత్వ ప్రజా ఆస్తులను పరిరక్షించండి
- అభివృద్ధి పథకాలను కొనసాగించండి
- అభ్యర్థుల వైఫల్యంతోనే పార్టీ ఓటమి
- ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాల పైన పూర్తి నమ్మకం విశ్వాసం ఉన్నప్పటికీ ఎమ్మెల్యే అభ్యర్థుల వైఫల్యం మూలంగానే టిఆర్ఎస్ ఓటమి చెందిందని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు అన్నారు. సోమవారం మహబూబాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీందర్రావు మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన చరిత్ర లిఖితమని కేసీఆర్ సంక్షేమ పథకాలు భవిష్యత్తుకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు కెసిఆర్ పాలన పైన పనితీరు పైన ప్రజలకు ఎలాంటి వ్యతిరేకతలేదని కేవలం టిఆర్ఎస్ ప్రకటించిన అభ్యర్థులపైనే ప్రజలకు వ్యతిరేకత ఉన్నదన్నారు. ఒకానొక దశలో కొంత మంది అభ్యర్థులను మార్చాలని ప్రజల నుంచి పార్టీ కార్యకర్తల నుంచి ఒత్తిడి వచ్చినప్పటికీ మార్చకపోవడం మూలంగానే టిఆర్ఎస్‌కు గట్టి దెబ్బ తగిలిందని ఓటమి మిగిలిందన్నారు. తాను తెలంగాణ వ్యాప్తంగా వివిధ సభలలో వివిధ జిల్లాలో పర్యటించగా ప్రజల్లో కేసీఆర్ పట్ల పార్టీ పట్ల వ్యతిరేకతలేదని స్పష్టమైనదన్నారు. కెసిఆర్ పై అభిమానం ఉన్నదని ఆరోపణలు లేవన్నారు. పార్టీని రాష్ట్రాన్ని చెక్క దిద్దుకోవడం కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ మూడు నెలల ముందుగా అభ్యర్థులను పిలిచి శిక్షణ ఇచ్చి పార్టీ కార్యకర్తలను ఉద్యమకారులను ప్రజలను సమన్వయం చేసుకోవాలని చెప్పినప్పటికీ అభ్యర్థులు పట్టించుకోక ఏకపక్షంగా వ్యవహరించారని విమర్శించారు. పార్టీ ఓటమిపై రివ్యూ నిర్వహిస్తామని కార్యకర్తలను ఉద్యమకారులను సమయం చేసి గౌరవించుకుంటామన్నారు. భవిష్యత్తులో రాబోయే స్థానిక సంస్థలు జెడ్పిటిసి మున్సిపల్ ఎన్నికల్లో ఉద్యమకారులను పార్టీ నమ్మకమైన నాయకులను గెలిపించుకుంటామన్నారు. మహబూబాబాద్ జిల్లాలో ఇద్దరు పార్టీ అభ్యర్థులు ఓటమి చెందారని ఈ పార్టీకి తీరని నష్టం అన్నారు. మహబూబాబాద్‌లో నూతనంగా గెలిచిన ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగించాలని కోరారు. జిల్లాలో చేపట్టిన మెడికల్ ఇంజనీరింగ్ హార్టికల్చర్ కళాశాల పనులు పూర్తి చేయాలని భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. అలాగే భూకబ్జాదారుల కబంధహస్తాల్లో చిక్కుకుపోయిన చెరువులు శిఖాలు ప్రభుత్వ భూములను కాపాడాలని సూచించారు భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి తప్పిదాలు జరగకుండా ప్రజల ప్రభుత్వాసులకు రక్షణ కల్పించాలని భూముల ఆక్రమించుకున్న వారు ఎంతటి వారైనా సరే భూములకు రక్షణ కల్పించాలని విముక్తి కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు బానోతు రవికుమార్, జెర్రీ పోతుల వెంకన్న, ఎడ్ల వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

మురళి నాయక్ గెలుపు కోసం కృషి చేసిన ప్రతీ వ్యక్తికి కృతజ్ఞతలు

- కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్
- వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్

నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ గెలుపు కోసం కష్టపడి కృషిచేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు అని ఆ పార్టీ మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, వైస్ ఎంపీపీ జేల్లా వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ నాయక్, ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, మద్ది రాజేష్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోగుల అశోక్ యాదవ్, మాజీ ఎంపీపీ గోగుల మల్లయ్య, మాజీ సర్పంచ్ పట్నంశెట్టి నాగరాజు అన్నారు.మండల కేంద్రంలోని వివిధ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో కలిసి శనివారం మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థిగా నియమించడంతోనే కాంగ్రెస్‌లో జోష్ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ యాకన్న స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు రత్నపురం యాకయ్య ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాదాద్రి, నెల్లికుదురు పిఎసిఎస్ వైస్ చైర్మన్ టాన్ సింగ్, మాజీ సర్పంచ్ భోజ్యా నాయక్, బాలాజీ నాయక్, దేవేందర్ రెడ్డి, పెరుమాండ్లశంకర్, కృష్ణ, వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా తీర్పును గౌరవిస్తాం : సీతారాములు

నవతెలంగాణ-తొర్రూరు

ప్రజా సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలను పరిష్కరించుకుంటూ నిత్యం ప్రజల మధ్య ఉంటున్న ఎర్రబెల్లి దయాకర్ రావు వంటి నాయకుడు ఓడిపోవడం మేము జీర్ణించుకోలేకపోతున్నామని అయినా ప్రజా తీర్పును శిరసావహిస్తామని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్ లతో కలిసి మాట్లాడారు. 2023 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా, పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని ప్రజా తీర్పును స్వాగతిస్తున్నామని, శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కెసిఆర్, నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు తీసుకున్న సంక్షేమ పథకాలను ప్రజలు అర్థం చేసుకోలేదని భావిస్తున్నామన్నారు. పాలకుర్తిలో ఎమ్మెల్యేగా గెలిచిన యశస్విని రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఎర్రబెల్లి దయాకర్ రావు ఎమ్మెల్యేగా, మంత్రిగా నియోజకవర్గంలో 450 కోట్లతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టో హామీలు అమలు చేయాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో ఎప్పటికప్పుడు ఎండగడతామని అన్నారు. కొంతమంది కాంగ్రెస్ నాయకులు కొన్ని ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకుల ఇండ్ల మీదికి రావడం బెదిరింపులకు దిగడం సమంజసం కాదన్నారు. ఇలాంటి వారిని నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన యశస్విని రెడ్డి ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలని కోరారు. తెలంగాణ పోరాట సమయం నుండి జెండా మోసిన వాళ్ళమని, ఉద్యమ నేపథ్యం ఉన్న పార్టీలో, నాయకుల కింద పనిచేసిన వారమని, ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదన్నారు. ప్రజాక్షేత్రంలో గెలుపు ఓటములు సహజమని, అధికారంలో ఉన్నప్పుడు విర్రవీగలేదని, ఓడిన తర్వాత కుంగిపోవడం లేదని, టిఆర్ఎస్ వర్కింగ్ పార్టీ అధ్యక్షులు కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో పటిష్టమైన నాయకత్వం ఉందని మరింత బాధ్యతగా ప్రతి సందర్భంలో పార్టీని బలోపేతం చేయడానికి మరింత కృషి చేస్తామని అన్నారు. ఓడిపోయిన మాపై ప్రజలు మరింత ప్రతిపక్ష బాధ్యత పెట్టారని, బాధ్యతగా, గౌరవంగా వ్యవహరిస్తామని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వారు కూడా అలాగే వ్యవహరిస్తే గౌరవంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు లింగాల వెంకటనారాయణ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, నాయకులు కర్ణ నాగరాజు, కుర్ర శ్రీనివాస్, రాములు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల పార్టీ పదవికి రాజీనామా...!

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం తానంచర్ల నా స్వంత గ్రామంలో 130 ఓట్లు కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ రావడానికి నైతిక బాధ్యత వహిస్తూ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నాట్లు రామసహాయం సత్యనారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసుకున్న కార్యకర్త సమావేశంలో ఆయన నిర్ణయన్నీ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఎస్ రెడ్యానాయక్ ఓటమి చెందడం బాధాకరమన్నారు. ఆయన దయతో అనేక పదవులు అనుభవించిన నేను నైతిక బాధ్యత వహిస్తున్నానని తెలిపారు. నేను గతంలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లో నాకు మండల పార్టీ అధ్యక్ష పదవికి అవకాశం ఇచ్చినా అభివృద్ధికి కృషి చేసిన ప్రతి నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞత అభినందనలు తెలిపారు. అంతేగాక నూతనంగా గెలుపొందిన ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు.



ప్రజా సమస్యలపై పోరాటం

- బానోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని గత రెండు పర్యాయలు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగించిందని భవిష్యత్తులో ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుందని బానోత్ శంకర్ నాయక్ తెలిపారు. సోమవారం మహబూబాబాద్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజా తీర్పును గౌరవిస్తామన్నారు. రాజకీయాలలో గెలుపోటములు సహజం అని తెలిపారు. అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగేలా చూస్తామని పేర్కొన్నారు. మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధపడవద్దు, అధైర్యపడొద్దని, నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, పదవిలో ఉన్నా లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, కష్ట సుఖలలో అండగాఉంటానని హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో పరకాల శ్రీనివాస్‌రెడ్డి,మర్రిరంగారావు రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం యశస్విని : భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

దేశ భవిష్యత్‌లో యువత కీలకపాత్ర పోషిస్తుందని, నేటి యువతకు పాలకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన మామిడాల యశస్విని రెడ్డి ఆదర్శంగా నిలుస్తుందని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు ఎడవెల్లి భూపాల్ రెడ్డి అన్నారు. యశస్విని రెడ్డి తన ప్రత్యర్థి అయిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై భారీ మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. దీన్ని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలోని దుర్గామాత ఆలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. నెమరుగొమ్ముల విమలా దేవి తర్వాత ఎమ్మెల్యేగా గెలిచిన రెండో మహిళాగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. పాలకుర్తి ప్రజలకు ఎర్రబెల్లి నుండి విముక్తి కలిగిందన్నారు. కార్యక్రమంలో నిమ్మల వీరన్న, ముద్దసాని హరి, బాంబుల సత్తిరెడ్డి, తుమ్మ మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సురేష్ బాబు, సాయి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన మంత్రి సత్యవతి, ఎంపీ కవిత

- డోర్నకల్, మానుకోట ఓటమిపై వివరణ



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ ఓటమి అనంతరం సోమవారం సాయంత్రం హైదరాబాదులో మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావును మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఎంపీ మాలోత్ కవిత కలిశారు. మహబూబాబాద్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షురాలుగా ఉన్న మాలోత్ కవిత డోర్నకల్ నియోజకవర్గం ఇన్చార్జిగా పనిచేశారు. ఆ నియోజకవర్గంలో కవిత తండ్రి డిఎస్ రెడ్యా నాయక్ ఓటమి చెందారు. రాష్ట్ర గిరిజన మహిళ సంక్షేమ శాఖ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మహబూబాబాద్ ఇన్చార్జిగా పని చేశారు. ఆ ఇద్దరూ బాధ్యతలు తీసుకున్న మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గాలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు డిఎస్ రెడ్యా నాయక్, మాలోత్ శంకర్ నాయక్ ఓటమి చెందారు. ఎంపీ కవిత పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న ఏడు అసెంబ్లీ స్థానాలలో భద్రాచలం మినహా ములుగు, నర్సంపేట, మహబూబాబాద్, డోర్నకల్, ఇల్లందు, పినపాకలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఓటమి చెందారు. ఒక భద్రాచలంలో మాత్రమే బీఆర్ఎస్ అభ్యర్థి తెల్ల వెంకటరావు గెలుపొందారు. గెలుపొందిన టిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస రెడ్డికి సమీప మిత్రుడు కావడంతో ఆయన కూడా కాంగ్రెస్‌లోకి పోతాడని ప్రచారం జరుగుతుంది. అదే జరిగితే మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు రూలింగ్ చేయనున్నారు. ఈ క్రమంలో మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గాల్లో టిఆర్ఎస్ అభ్యర్థుల ఓటమిపై వివరణ ఇచ్చినట్లు సమాచారం. ఆ అభ్యర్థులు ఇద్దరూ సిట్టింగ్ అభ్యర్థులు కావడంతో ప్రజల్లో సహజంగా ఉన్న వ్యతిరేకత తప్ప కెసిఆర్ పైన కెసిఆర్ కుటుంబం పైన కేసీఆర్ పాలన పైన కేసీఆర్ సంక్షేమ అభివృద్ధి పథకాలపైన బిఆర్ఎస్ పార్టీ పైన ఎలాంటి వ్యతిరేకత కనిపించలేదని వివరణ ఇచ్చినట్లు సమాచారం.

కమ్మ సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-బయ్యారం

కమ్మ సంఘం నూతన మండల కమిటీని సోమవారం ఎన్నుకోవడం జరిగింది. మండల కేంద్రంలో కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో కమ్మ ఫంక్షన్ హాలులో కొల్లా వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆ సంఘం సమావేశం జరిగింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కమిటీ మారాల్సి ఉండగా కరోనా కారణంగా వాయిదా పడింది. ఈ సమావేశంలో మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా కొల్లా హరినాధ బాబు, మల్లిపెద్ది రాఘవరావు, చల్లగుండ్ల వెంకటనారాయణ, చల్లగుండ్ల గోపయ్యలను, నూతన కమిటీ అధ్యక్షులుగా యార్లగడ్డ శేషగిరిరావు, ఉపాధ్యక్షుడిగా పుట్టగుంట సత్యనారాయణ, కార్యదర్శిగా ఉప్పలపాటి బాబురావు, సహాయ కార్యదర్శిగా ఎలమర్తి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా పుసులూరి మాధవరావు, నూతన కమిటీ సభ్యులుగా వల్లేపల్లి కపిల్ కుమార్, మక్కెన తిరుపతిరావు, ఉప్పలపాటి దినేష్, పుట్టగుంట రమేష్, దూదిపాల్ల రాజేష్, చల్లగుండ్ల ఉప్పలయ్య, పావులూరి అజయ్, కాటూరి సురేష్, పోట్ల ఉపేందర్, పుట్టగుంట వెంకటేశ్వర్లు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కమ్మ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోటగుళ్లలో జెడ్పీ సీఈవో విజయలక్ష్మి పూజలు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల లో సోమవారం జడ్పీ సీఈవో విజయలక్ష్మిస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో జెడ్పి సీఈవో విజయలక్ష్మి, గణపురం ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతితో కలిసి దీపాలను వెలిగించారు. ఈసందర్భంగా అర్చకులు నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా కార్తీకమాసం సోమవారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు అనంతరం మహిళలు దీప దానాలు చేయడంతో పాటు నందీశ్వరుడు, తులసి, మేడీ, రావి ఉసిరి, మారేడు, నాగదేవుని, పుట్ట వద్ద



దీపాలను వెలిగించారు. కార్తీకమాస ఉత్సవాలను పురస్కరించుకొని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కోసం భారీ ఏర్పాట్లు చేసింది.

మంథని నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు: కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మంథని నియోజకవర్గ చరిత్రలోనే రికార్డు బ్రేక్ చేసి నాటి పీవీపేరిట ఉన్న రికార్డును తిరగరాసి ఐదో సారి అఖండ మెజార్టీతో విజయం సాధించిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరొక్కమారు తన నియోజకవర్గ స్థాయి లో పట్టు నిలుపుకున్నారు. నిన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ లో ప్రతి రౌండ్ లోను ఆధిక్యాన్ని సాధించారు.21 రౌండ్ లలో మంథని నియోజకవర్గ పరిధిలోని తన సొంత కాటారం మండలం లో మరొక్కమారు పట్టును నిలుపుకొన్నారు. ఏది ఏమైనా మంథని నియోజకవర్గ పరిధి కాంగ్రెస్ పార్టీ కంచుకోట అన్న విషయం మరొక్కమారు నిజం చేసిన ప్రతి ఓటర్ కు మండల నాయకలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మండల పార్టీ అధ్యక్షులు ఎండీ అక్బర్ ఖాన్, యూత్ మండల అధ్యక్షులు కటకం అశోక్, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు సత్యమ్మ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గయ్య ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, కాంగ్రెస్ నాయకులు హదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఎమ్మెల్యే శ్రీధర్ బాబు గెలుపుకు కృషి చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు: ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు కొట్టే ప్రభాకర్

నవతెలంగాణ-కాటారం



కాంగ్రెస్ పార్టీ మంథని నియో జకవర్గ అభ్యర్థి దుద్దిల్ల శ్రీధర్ బాబు గెలుపు కోసం కష్టపడి కృషిచేసిన ఓబిసి, బీసీ ఓటర్లకు, కార్యకర్తలకు ఓబిసి సెల్ మండల అధ్యక్షులు కొట్టే ప్రభాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈసం దర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో బహుజన బిడ్డ అని ముసుగు వేసుకొని అనేక విష ప్రచారాలు చేసిన ఈప్రాంతంలోని బిసి ఓటర్లు ఎవరికి ఓటు వేస్తే న్యాయం చేస్తారని ఆలోచించి ఓటు వేసి శ్రీధర్ బాబును భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. శ్రీధర్‌బాబును ముందుకు తీసుకువెళ్లిన బీసీ ఓటరు దేవుళ్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో బీసీలకు పెద్దపీట వేసే విధంగా శ్రీధర్‌బాబు కృషి చేస్తారని పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మంగపేట

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని కొత్తపేట గ్రామంలో చోటు చేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తపేట గ్రామానికి చెందిన ముత్తినేని మోహన్ రావు (62) వాటర్ హీటర్ తో స్నానానికి బకెట్ లో వేడినీళ్లు పెట్టుకున్నాడు. నీళ్లు వేడైన ఆనంతరం హీటర్ ను ప్లగ్ నుండి తీస్తున్న క్రమంలో విద్యుద్ఘాతానికి గురై చేతిలో ఉన్న హీటర్ పొట్టకు తాకి వదలక పోవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.

రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ నాయకుడు మృతి

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

మండలంలోని రోహిర్ గ్రామా నికి చెందిన టిఆర్ఎస్ నాయ కుడు రైతు జాడి లక్ష్మణ స్వామి 33 రోడ్డు ప్రమాదంలో ఆదివారం రాత్రి మృతి చెందాడు. సంఘటన వివ రాలు ఇలా ఉన్నాయి. ద్విచక్ర వాహ నంపై లక్ష్మణస్వామి అతడి బావ మరిది సొదారి రమేష్‌తో కలిసి రొయ్యూర్ నుంచి ఏటూరునాగారం వచ్చారు. పలు పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళ్తుండగా 163 జాతీయ రహదారి మొదటి బ్రిడ్జి వద్ద ద్విచక్రవాహనంను వెంక టాపురం(కె) వైపు వెళ్లే కొబ్బరిబొండాల వాహనం వెనుకనుంచి ఢీకొట్టింది. దీంతో రోడ్డు పక్కనే ఉన్న రేలింగ్‌కు బలంగా ఢీకొని లక్ష్మణస్వామి అక్కడికక్కడే మృతి చెందగా బావమరిది అయిన సొదారి రమేష్ ఎడమ కాలు నుజ్జు నుజ్జు అయ్యింది. రాత్రి సమయంలో స్థానిక పోలీసులకు సమాచారం అందగా 108లో క్షతగాత్రుడిని ఎంజీఎంకు తరలించారు. లక్ష్మణస్వామి మత దేహాన్ని ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రికి తరలించి పోస్టు మార్టం నిర్వహించినట్లు ఎస్సై గుగ్రం కష్ణప్రసాద్ తెలిపారు. లక్ష్మణస్వామికి మూడు ఎకరాల మిర్చితోట కూడా ఉండడంతో పురుగుమందులు తీసుకొని వస్తుండగా ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. భార్య ఈశ్వరి, చదువుకుంటున్న ముగ్గురు కుమారులు ఉన్నారు.

లక్ష్మణస్వామి కుటుంబాన్ని ఆదుకుంటాం

బీఆర్ఎస్ నాయకుడు జాడి లక్ష్మణ స్వామి రోడ్డు ప్రమాదంలో మతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మణస్వామి కుటుంబానికి అండగా ఉంటామని వారు తెలిపారు. వారి వెంట జెడ్పీకోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, మండల పార్టీ అధ్యక్షుడు సునీల్‌కుమార్, దుర్గం రమణయ్య, తుమ్మ మల్లారెడ్డి, ఖాజాపాషా, కూనూరు మహేష్, అంతటి నాగరాజు, చంద్రబాబు, రాంబాబు, బోజారావు ఉన్నారు.

ప్రజా తీర్పును గౌరవిస్తాం.. కార్యకర్తలెవరు అధైర్య పడవద్దు..



మాజీ ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-భూపాలపల్లి

గడిచిన 5 సంవత్సరాలలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసిన అయినా ప్రజలు ఆదరి ంచలేదని ప్రజా తీర్పును గౌరవిస్తామని భూపా లపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సో మవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతితో కలిసి గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లా డుతూ జరిగిన ఎన్నికల ఫలితాలు నిరాశను కలిగి ంచాయని, భూపాలపల్లి నియోజకవర్గం డిలిమిటేషన్ 2009 నుండి రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించిన ప్రజల కోసం ప్రభుత్వం ద్వారానే కాకుండా ట్రస్ట్ పేరట అనేక కార్యక్రమాలు నిర్వహించి భూపా లపల్లి అభివృద్ధికి ప్రత్యేక కృషి చేశామని తెలిపారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితిల్లో కూడా నిత్యం ప్రజలాు అత్యంత చేరువగా ఉండి సేవా చేయడం జరి గిందన్నారు. అయినా ప్రజలు మమ్ములను ఆదరిం చలేదని ప్రజా తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. ప్రజా స్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర కూడా కీలకమైందేనని ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష హోదా నిర్వహిస్తూ ప్రజా సమ స్యలపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. నియో జకవర్గ ప్రజలు మాపై ఇంత అసంతృప్తి ఉందనే ఏఒక్క రోజు ఊహించలేదని అలాంటి ఘటనలు ఎప్పుడూ నియోజకవర్గంలో కనబ డలేదని తెలిపారు. మాలో ఎలాంటి లోపాలున్న సరి చేసుకుంటామని వెన్నుపోటు రాజకీయాలు మాత్రం సహించేది లేదని పెద్ద నాయ కుల స్థాయిలోనే పార్టీ ఫిరాయింపులు వెన్నుపోటులు జరిగాయని, అన్ని మండ లాల స్థాయిలో నివేదికలు తీసుకొని పార్టీ అధ్యక్షుడు, కార్యనిర్వాహక అధ్యక్షులకి వెన్నుపోటుదారుల విష యంపై అధిష్టానానికి వివరి స్తామని తెలిపారు. ఏదేమైనా ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పులో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన గండ్ర సత్య నారాయణరావుకు అభినందనలు తెలుపుతూనే ప్రభు త్వం తరఫున వారు ప్రజలకు ఇచ్చిన హామీలను వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. కార్యకర్తలు నాయ కులు అధైర్య పడవద్దని మీకు అందు బాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. తన గెలుపు కోసం ప్రయత్నం చేసిన ప్రతిఒక్కరికి పత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, భూపాలపల్లి మున్సి పల్ చైర్‌పర్సన్ ఎస్.వెం కటరాణి, సిద్దు, నాయకులు మాడ హరీష్‌రెడ్డి, దార పూలమ్మ, తిరుపతమ్మ, మేకల రజిత మల్లేష్, నాయకులు పాల్గొన్నారు.

ఐదవసారి మంథని ఎమ్మెల్యేగా శ్రీధర్ బాబు రికార్డ్

గతంలో నాలుగు సార్లు గెలిచిన మాజీ ప్రధాని పీవీ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్


మంథని ఎమ్మెల్యేగా శ్రీధర్ బాబు ఐదు సార్లు గెలిచి రికార్డ్ సృష్టించారు.దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్, భారత జాతీయ కాంగ్రెస్ రాజకీయ నాయకుడు శ్రీపాద రావు ఆరుగురు సంతా నంలో నాల్గవవాడు. అతను ఢిల్లీ విశ్వవి ద్యాలయం నుండి పట్టభద్రుడయ్యాడు. 1999 లో తన తండ్రిని నక్సలైట్లు హత్య చేసిన తరువాత రాజకీ యాల్లోకి రావడానికి ముందు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాది . ఆ సమయంలో మంథని నియో జకవర్గంలోనూ, మరింత ప్రత్యేకంగా కరీంనగర్ జిల్లాలోనూ తన తండ్రి పనిని కొనసాగించాల్సిన బాధ్యత తనపై ఉందని ఆయన నిర్ణయించుకున్నారు. శ్రీధర్‌బాబు శాసనసభ సభ్యుడిగా ఉన్నప్పటి నుంచి మంథనిలోని వెనుకబడిన ప్రాంతంలో అభివృద్ధి పనులు చేయడంలో పేరుగాంచాడు. ఈప్రాంత ప్రజలకు ఎల్ల ప్పుడూ సన్నిహితంగా ఉంటాడు. ఈనేపథ్యంలో శ్రీధ ర్‌బాబు 1999 ఎన్నికలలో మంథని నుండి కాం గ్రెస్ టిక్కెట్‌పై గెలిచారు ఆయన తన సమీప ప్రత్యర్థి చంద్రు పట్ల రాంరెడ్డిపై 15 వేలకు పైగా ఓట్ల తేడాతో విజయం సాధించారు.2003లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాద యాత్ర చేపట్టే సమయానికి శ్రీధర్ బాబు కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ



అధికారంలోకి వచ్చిన 2004 ఎన్నికలలో అతను టీడీపీ అభ్యర్థి సోమారపు సత్యనారాయణపై 42,560 ఓట్ల తేడాతో విజయం సాధించాడు. అతను ప్రభు త్వంలో 12వ తెలంగాణలో ప్రభుత్వ విప్ అయ్యాడు. 2009 అసెంబ్లీ ఎన్నికలలో 13,000 కంటే ఎక్కువ ఓట్ల తేడాతో పూర్వ ప్రజారాజ్యం పార్టీకి చెందిన పుట్ట మధును ఓడించి తిరిగి ఎన్నికయ్యారు 2009లో కరీం నగర్ జిల్లా నుండి తెలంగాణ రాష్ట్ర సమితి, తెలుగు దేశం పార్టీల కూటమి నుండి బలమైన ప్రదర్శన మధ్య తిరిగి ఎన్నికైన ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్ బాబు. మే 2009లో వైఎస్ మంత్రివర్గంలో సభ్యునిగా ఉన్నత విద్య, ఎన్ఆర్ఐ వ్యవహారాల మంత్రిగా నియమి తులయ్యారు. 5సంవత్సరాలు మంత్రిగా పని చేసిన తరువాత అతను కిరణ్ కుమార్ రెడ్డి మంత్రి వర్గంలో పౌర సరఫరాలు, శాసనసభ వ్యవహా రాల మంత్రిత్వ శాఖకు మారారు. ఈక్రమంలో తెలంగాణ ఉద్యమం ఉధృత సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్య వస్థీ కరణ బిల్లు అసెంబ్లీలో చర్చకు వచ్చినప్పుడు తన శాసన సభ వ్యవహారాల శాఖ నుండి ఉపసం హరించు కోవడంతో 2 జనవరి 2014న మంత్రివర్గం నుండి రాజీనామా చేశారు. శ్రీధర్‌బాబు 2018లో చాలా కష్టపడి గెలిచారు. తన బీఆర్ఎస్ ప్రత్యర్థిపై 16,230 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. తెలంగాణ సిఎం కెసిఆర్ పదవీకాలానికి 8 నెలల ముందే అసె ంబ్లీని రద్దు చేయడంతో సెప్టెంబర్ 2018 లో ముం దస్తు ఎన్నికలకు పిలుపునిచ్చి ప్రతిపక్ష పార్టీలను గంద రగోళంలో పడేసారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికార టిఆర్ఎస్‌ను గద్దె దించాలని చాలా ఆశలు పెట్టుకుంది. మహాకూటమిని ఏర్పరచడానికి టిడిపి, టిజెఎస్, సిప ఐలతో పొత్తు పెట్టుకుంది.అయినా పట్టు సాధించ లేకపోయింది. టీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చింది. ఈక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్‌పై గెలిచిన 19 మంది ఎమ్మెల్యేలలో శ్రీధర్ బాబు ఒకరు. అప్పటికి మంథని నియోజకవర్గం నుండి నాలుగు సార్లు గెలిచిన శ్రీధర్ బాబు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సరసన నిలిచారు. ప్రస్తుతం జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో మంథని నియోజకవర్గం నుండి 5వ సారి గెలిచిన శ్రీధర్ బాబు చరిత్ర సృష్టించారు.

ఈనెల 10న నేషనల్ మీన్స్ కం మెరిట్స్ స్కాలర్‌షిప్ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



2023-24 విద్యా సంవత్సరానికి గాను నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ ప్రవేశ పరీక్ష ఈనెల 10న నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.రాంకుమార్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్‌రెడ్డిలు తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. పరీక్ష నిర్వహణకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి పరీక్షా కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. కాటారం పరీక్ష కేంద్రంలో(కాటారం, మహదేవ్‌పూర్, మలహర్ రావు, మహా ముత్తారం, పలిమెల మండలాలకు సంబంధించిన) 148 మంది విద్యార్థులు భూపాలపల్లి పరీక్షా కేంద్రంలో (భూపాలపల్లి గణపురం రేగొండ మొగుళ్లపల్లి చిట్యాల టేకుమట్ల మండలాలకు సంబంధించిన) 233 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాబోతున్నట్లు తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహించుటకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హాల్ టికెట్లను సంబంధిత వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాల్సిందిగా విద్యార్థులకు డిఇఓ సూచించారు. రెండు పరీక్షా కేంద్రాల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్‌లను, డిపార్టుమెంట్ ఆఫీసర్లను నియమించినట్లు వారు తెలియజేశారు. అదేవిధంగా సంబంధిత ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల్లో హాజరు కాబోతున్న విద్యార్థులందరు హాజరగునట్లు చర్యలు చేపట్టవలసిందిగా తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు కృష్ణమోహన్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపురం మండలంలోని రాపల్లి కోట సూరా రం క్రాస్ రోడ్ వద్ద సోమవారం ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వ ర్యంలో కొయ్యూరు అమరవీరుల వారో త్సవాల సందర్భంగా వాహనాల తనిఖీలు చేపట్టి సరైన ధ్రువీకరణ లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్ని ంచి వదిలిపెట్టారు. ఈవాహనాల తనిఖీల్లో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొ న్నారు.

ముక్తీశ్వరస్వామి దేవస్థాన ఆదయాం రూ.2 లక్షల 40 వేలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగామూడవ సోమవారం భక్తులతో దేవస్థానం కిటకిటలాడింది. భక్తులు తెల్లవారుజామున్నే గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా వివిధ రకాల పూజలు నిర్వహించారు. పులిహోర లడ్డుప్రసాల ద్వారా2,40,000 ఆదాయం వచ్చిందని ఈవో మహేష్ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
మహబూబాబాద్
మంగళవారం | డిసెంబర్ 05, 2023 | www.navatelangana.com

మొక్కులు తీర్చుకున్న కాంగ్రెస్ అభిమానులు

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణతోపాటు పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా యశస్విని రెడ్డి మెజార్టీ సాధించడంతో మండల కేంద్రంలో బీరువాలు తయారు చేసే కాంగ్రెస్ పార్టీ అభిమాని వీరయ్య సోమవారం మండల కేంద్రంలో గల శ్రీసోమేశ్వర లక్ష్మీన రసింహ స్వామిని దర్శించుకునేందుకు మోకాళ్లపై 350 మెట్లను ఎక్కి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నాడు. ఈ సందర్భంగా బీరయ్య మాట్లాడుతూ తెలంగాణతోపాటు పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ గెలువాలని మొక్కుకున్నానని, కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో మొక్కులు చెల్లించానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి విజయం సాధించడంతో మండల కేంద్రంలో గల ఎస్ఆర్ టి పాయింట్ లో టీ పాయింట్ యజమాని కాటబత్తిని సోమేశ్వర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన మహిళలు ఆగ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిరు సోమనారాయణ ఆధ్వర్యంలో 350 మెట్లకు మెట్టుకో కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పసులాది వెంకటేష్, ప్రశాంత్, పాలెపు సత్తయ్య, పెనుగొండ రమేష్, కామారపు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

పట్టు నిలుపుకున్న కాంగ్రెస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

2023 ఎమ్మెల్యే ఎన్నికల్లో గోవిందరావుపేట మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ తన పట్టు నిలుపుకొని మెజారిటీ సాధించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మండలం నుండి మెజారిటీ సాధించిన కాంగ్రెస్ పార్టీ ఈసారి కూడా తన మెజారిటీని తగ్గకుండా కాపాడుకొని ఔరా అనిపించింది. గత జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో సుమారు 800 పైచిలుకు ఓట్లు వెనుకబడిన కాంగ్రెస్ పార్టీ ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కొంత బలహీన పడిందని పలు రాజకీయ పార్టీలు అభిప్రాయపడ్డాయి. పస్రా గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధుల నిర్వాకం వల్ల నష్టపడిందని వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయడం కూడా జరిగింది. ఈ నేపథ్యంలో ఈసారి ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వెనుకబడి పోతుందని ఇతర పార్టీలు అంచనా వేశాయి. అంచనాలను పటాపంచలు చేస్తూ 35 పోలింగ్ బూత్‌ల పరిధిలో మూడువేల పైచిలుకు ఓట్ల మెజారిటీ సాధించి విమర్శకుల నోళ్లు మూగించారు. ప్రధానంగా పస్రా సెక్టార్లులో ఉన్న 16 పోలింగ్ బూత్‌ల్లో కేవలం రెండు బూత్‌ల్లోనే టిఆర్ఎస్ పార్టీకి స్వల్ప ఆధిక్యం రాగా ఓవరాల్‌గా 1600 ఓట్ల మెజారిటీ సాధించారు. అదేవిధంగా 19 పోలింగ్ బూత్‌లు కలిగిన చల్వాయి సెక్టార్ నుండి సుమారు 1700 మెజారిటీ కైవసం చేసుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల కంటే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు రెండు మూడు వందల మెజారిటీ సాధించామని ఆ పార్టీ నాయకులు తెలుపుతున్నారు. తమ అంచనాలను తలకిందులు చేస్తూ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా తీర్పు ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుపుతున్నారు. ప్రధానంగా పస్రా సెక్టార్ పరిధిలో పార్టీలోకి కొత్త నాయకులను చేర్పించడం, చెదిరిన పార్టీని కొంతమేర శక్తి వంచన లేకుండా కష్టపేసి పూర్వ వైభవం తీసుకురావడంలో పిఏసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి పడిన కష్టం చేసిన పని విధానం అభినందనీయమని అంటున్నారు. ఇక్కడ గతంలో జరిగిన లోటును పూడ్చడంలో నిర్విరామంగా శ్రమించాల్సి వచ్చిందని ఎల్లారెడ్డి తెలిపారు. అదేవిధంగా చల్వాయి సెక్టార్ పరిధిలో చల్వాయి గ్రామ ఉపసర్పంచ్ తెల్ల ప్రసాద్ ఆధ్వర్యంలో కూడా చక్కటి కషి జరిగిందని అందరి సమిష్టి కృషి వల్లే విజయం సాధ్యమైందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ కాదని నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధుల సమిష్టి కృషితోనే మండలంలో మంచి మెజారిటీ సాధించామని తెలిపారు. మండలంలోని అన్ని బూత్‌లలో ఒకటి రెండు మినహా అన్నింటిలోనూ ఎంతో కొంత మెజారిటీ రావడం భవిష్యత్తులో కాంగ్రెస్‌కి శుభదాయకంగా విజయం వరిస్తుందని వెంకటకృష్ణ తెలిపారు.

అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదు..?

నవతెలంగాణ-కాటారం

అధికారం ఎవరికి శాశ్వతం కాదని, రాజకీయాల్లో గెలుపోటములు సహజమేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్, మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం సునీల్ రెడ్డి, రాంరెడ్డిలు మాట్లాడుతూ అధికారం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీలు నెరవేర్చలేని పక్షంలో ప్రజల తరుపున పోరాడుతామని, మంథనిలో చిల్లర రాజకీయలకు కేరాఫ్ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలని తెలిపారు. మొన్న జరిగిన ఎన్నికల్లో శ్రీధర్‌బాబుకి అమ్ముడు పోయానని బిఆర్ఎస్ నాయకులు, పుట్ట మధుకు అమ్ముడు పోయానని కాంగ్రెస్ నాయకులు విష ప్రచారం చేశారని, నన్ను నమ్మి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఒక నీతి నిజాయతీ గల పార్టీ బీజేపీ, నమ్మిన సిదాంతం కొరకు పని చేస్తాం ఒక్క రూపాయి కూడ పంచలేదని, మంథని లో కాలేజీ లు, ఫ్యాక్టరీ లు, హాస్పిటల్‌లు ఏర్పాటు చేయాలని ఈప్రాంతం అభివృద్ధి చెందాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ కొండాపాక సత్యప్రకాష్, జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతికుమార్, కాటారం మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు పూసల రాజేంద్ర ప్రసాద్, బొల్లం కిషన్, మేడిపల్లి పూర్ణ చందర్, మండల ఉపాధ్యక్షుడు రేపాక శంకర్, సీనియర్ నాయకులు కొట్టె సాంబయ్య, యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

పటేల్ నాయక్‌ను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-పెద్దవంగర



మండలంలోని రాజమాన్ సింగ్‌తండా సర్పంచ్ గుగులోత్ పటేల్ నాయక్ కుమారుడు చిన్న వయసులోనే అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మలు పటేల్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట మండల సీనియర్ నాయకులు శ్రీరాం సుధీర్, సుధగాని మనోహర్, మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమారెడ్డి, ఎన్ఆర్ఐ పాకనాటి సునీల్ రెడ్డి, మెట్టు నగేష్, బానోత్ సోమన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోత్ కిషన్, కొండపల్లి విజయపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజా తీర్పును గౌరవిస్తాం.. కార్యకర్తలకు అండగా ఉంటాం..

- మానుకోట ఎంపీ మాలోతు కవిత

నవతెలంగాణ-మరిపెడ



డోర్నకల్‌లో నియోజకవర్గంలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని మా కోసం కృషిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని మహబూబాబాద్ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి మాలోత్ కవిత అన్నారు. సోమవారం మరిపెడ మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ రెడ్యానాయక్ కు కెసిఆర్ బీఫామ్ ఇచ్చిన కానుండి ఎన్నికలు పూర్తి వరకు ఆయన వెంట ఉండి సైనికుల పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అట్లాగే రెడ్యానాయక్ కోసం ఓట్లు వేసి మా వెంట నిలిచిన ఓటర్లకు అభినందనలు తెలిపారు. రెడ్యానాయక్ ఓడిపో యినంత మాత్రాన ఎవరు అధైర్య పడవద్దని, మీకు ఏ కష్టం వచ్చిన బిఆర్ఎస్ పార్టీ జిల్లాఅధ్యక్షురాలుగా మీ వెంట ఉంటానని ఆమె భరోసా కల్పించారు. అంతేగాక రెడ్యానాయక్ ఓటమికి గల కారణాలను జరిగిన లోటుపాట్లను సమీక్షించుకుంటామన్నారు. ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. నూతనంగా ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ జాటోతు రామచందర్ నాయక్ కు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

ఈసమావేశంలో జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, జెడ్పీ టిసి సభ్యురాలు శ్రీమతి తేజావత్ శారద రవీందర్, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వ రరావు, మాజీ ఎంపీపీ జి.వెంకన్న నాయక్, నాయ కులు కుడితే మహేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఎన్నికల విజయవంతంలో అందరి కృషి.. అన్ని వర్గాలకు అభినందనలు

- కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల 20 23ని మహబూబాబాద్‌లో విజయవంతం చేసిన అన్ని వర్గాల ప్రజలు అధికారులు ప్రజా ప్రజలకు అభినందనలు శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలిపినట్లు జిల్లా కలెక్టర్ శశాంక ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు 2023 అక్టోబర్ 9న ప్రకటించినప్పటి నుండి మహబూబాబాద్ జిల్లాలో డోర్నకల్, మహబూబాబాద్ నియోజక వర్గాలలో నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి, పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్ నిర్వహణ వరకు జి ల్లాలోని రెండు నియోజకవర్గాలలో ప్రశాంతమైన వాతా వరణంలో ఎన్నికలు నిర్వహణకు నిర్విరామంగా కృషిచేసి విజయవంతం కావడానికి దోహద పడిన అధికారులు అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, రిటర్నింగ్ అధికారులైన రెవిన్యూ డివిజనల్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులైన తహసిల్దార్లకు, రెవెన్యూ సిబ్బందికి అభినందనలు తెలిపారు. అలాగే సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్, పోలీస్ సిబ్బందికి, నోడల్ ఆఫీసర్లుగా పని చేసిన జిల్లా అధికార్లకు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, సెక్టార్ ఆఫీసర్లుగా పని చేసిన మండల స్థాయి వివిధశాఖల అధికారులకు, కౌంటింగ్ అసిస్టెంట్లకు, బూత్ లెవెల్ సూపర్వైజర్లకు, బూత్ లెవెల్ అధికారులకు, పంచాయతీ సెక్రెటరీలకు, స్వీప్ నిర్వహణకు కృషి చేసిన అధికారులకు, ఎంసీసీ కై పని చేసిన ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీ బృందాలకు, ఎక్స్పెండిచర్ ఏఈ వోలు, ఏటీఎస్ బృందాలకు, ప్రొహి బిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులకు ఇతర శాఖల సిబ్బందికి, మీడియా సిబ్బందికి, పోలింగ్‌కు పెద్దఎత్తున తరలి వచ్చి ఓటుహక్కు వినియోగిం చుకున్న ప్రజలకు, సహ కరించిన రాజకీయపక్షాలకు, అందరికి పేరుపేరున కలెక్టర్ శశాంక్ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

ముచ్చటగా మిగిలిన 'హ్యాట్రిక్' ప్రచారం

ఫలించని పాదరక్షలు.. విడిచిన దీక్ష..

కన్నీటి పర్యంతమైన ఆఇద్దరు

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు ఫణంగా పెట్టిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మానుకోట నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన ముద్ర వేసిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అసెంబ్లీ ఎన్నికల్లో మూడో సారి గెలుపొందాలని, హ్యాట్రిక్ సాధించాలని ఎంతో ఆశతో తమ జీవితాలకు కొండంత అండగా ఉండి తమకు బతుకుబాట చూపి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు.. వేస్తారని. ఆశతో దీక్ష చేపట్టిన ఆ ఇద్దరికి ఎన్నికల ఫలితాలు షాక్‌ను మిగిల్చాయి. ఎన్నికల్లో టీఆర్ఎస్ ఓటమి ఫలితాలు ఆ ఇద్దరినీ కన్నీటి పర్యంతం చేశాయి. తాము చేపట్టిన దీక్ష ఫలించకపోవడంతో ఆ ఇద్దరు తీవ్ర మానసిక వేదన గురయ్యారు. కన్నీటి పర్యంతమై తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ఇద్దరిలో ఒకరు మంత్రి సత్యవతి రాథోడ్ కాగా మరొకరు మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కూతురు తేజస్విని. విషయం ఏమిటి అంటే మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కు ఎమ్మెల్సీ పదవినిచ్చి మంత్రిని చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది ఆయన రుణం తీర్చుకోవడం కోసం సత్యవతి రాథోడ్ గత ఆరు నెలల క్రితం కెసిఆర్ మూడోసారి గెలుపొందాలని హ్యాట్రిక్ సీఎంగా చరిత్ర ఎక్కాలని సత్యవతి రాథోడ్ పాదరక్షలు విడిచి ప్రచారం ప్రారంభించారు. అలాగే గత నాలుగు నెలల క్రితం తన చేతి పై కేసీఆర్ పేరును పచ్చబొట్టు వేసుకున్నారు నాటినుండి ఎన్నికలనాటి వరకు సత్యవతి రాథోడ్ వానకనక ఎండనక రాత్రనకా పగలనకా చేసిన ప్రచారంలో పాదరక్షలు లేకుండా పర్యటనలు నిర్వహించారు. పాదరక్ష లేకుండా చేసిన పర్యటనలో ఎన్నోసార్లు అనారోగ్యానికి గురయ్యారు కూడా ఆయన మొక్క వని దీక్షతో పాదరక్షలు ధరించకుండా పర్యటనలు చేశారు. సీఎం కేసీఆర్ పార్టీ టీఆర్ఎస్ ఎన్నికల ఫలితాల్లో వెనుకబడిపోవడం పోడంతో సత్యవతి తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. అంతేగాక ఆమె కేసీఆర్ మూడోసారి సీఎం కావాలని మొక్కని దేవుడు లేడు అని నానుడి తన రాజకీయ గురువు తండ్రి కెసిఆర్‌ను మూడో సారి సీఎం చేయడం తన లక్ష్యమని ఎన్నో సభలో చెప్పారు.కానీ కెసిఆర్ మూడోసారి సీఎం కాకపోవడంతో సత్యవతి దీక్ష ముచ్చటగానే మిగిలిపోయింది. ఇకపోతే శంకర్ నాయక్ కూతురు తేజస్విని ఇంజనీరింగ్ చదివి తన తండ్రిని మూడోసారి ఎమ్మెల్యే చేయడం కోసం గత నెల రోజులుగా ప్రచారంలో పాల్గొన్నారు. మన ప్రచారానికి సార్థకత చేయకపోవడం కోసం తన తండ్రి మూడోసారి గెలు పొంది హ్యాట్రిక్ సాధించాలని ఎక్కడ పట్టి పాదరక్షలు విడిచి ప్రచారం నిర్వహించారు. కెసిఆర్, శంకర్ నాయక్ చేసిన పాపం ఏంటి అని వారు మనోవేదనకు గురయ్యారు. రైతాంగానికి ఉచిత విద్యుత్తు రైతుబంధు రైతు బీమా కాళేశ్వరం జలాలు ఇవ్వడమే పాపమా అని ఆవేదనకు గురయ్యారు. మహిళలకు పింఛన్లు కళ్యాణ్ లక్ష్మి కెసిఆర్ కిట్ ఇవ్వడమే నేరమా అని మదన పడ్డారు. మానుకోట విద్యార్థులకు ఇంజనీరింగ్ కళా శాల మెడికల్ కళాశాల హార్టికల్చర్ కళాశాలతో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు గురుకులాలు ఇవ్వ డమే వారు చేసిన పాపమా అని మనస్థాపానికి గురయ్యారు. మానుకోటను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంలో వారి చేసిన కృషి ప్రజలకు కనిపిం చలేదా ఓట్లు వేయడానికి ప్రజలకు చేతులు ఎందుకు రాలేదని మనోవేదనకు గురి అయ్యారు. ఏది ఏమైన నప్పటికే ఆ ఇద్దరూ రాజకీయంగా గెలవకపోవడంతో సత్యవతి రాథోడ్ తేజస్విని చేపట్టిన దీక్ష ఫలిం చకపో వడం ఆఇద్దరికి మనస్థాపం మిగిల్చిందని చెప్పక తప్పదు.

పెద్దవంగర ప్రజలకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-పెద్దవంగర



పాలకుర్తి నియోజకవర్గంలో కాం గ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశ స్వినిరెడ్డి గెలుపు కోసం కృషి చేసిన మండల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజలు మార్పు కోరుకున్నారని, బీఆర్ఎస్ పాలనపై విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. కాంగ్రెస్ తోనే రాష్ట్రంలోని పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని తెల్పి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, సీనియర్ నాయకుడు దుంపల శ్యామ్, వేముల వెంకన్న, తోటకూరి శ్రీనివాస్, మండల నాయకులు సీతారాం నాయక్, జగ్గా నాయక్, వెంకన్న నాయక్, దంతాలపల్లి రవి, దండుగుల ఎల్లయ్య, దాసరి శ్రీనివాస్, కర్నాకర్‌రెడ్డి, అనపురం శ్రీనివాస్, చట్టు యాకన్న, జానీ పాల్గొన్నారు.

c
m
y
k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం | డిసెంబర్ 05, 2023 | www.navatelangana.com

జాతీయ ఆర్చరీ పోటీలకు ఆర్‌డిఎఫ్ విద్యార్థులు

నవతెలంగాణ-పర్వతగిరి

ఎస్జీఎఫ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ జిల్లాల నుండి ఆర్చరీ క్రీడాకారులు సుమారు 150 మందికి పైగా పాల్గొనడం జరిగింది. ఈ పోటీలలో ఆర్ డి ఎఫ్ విద్యార్థులు రికర్వ్ విభాగంలో 6 మంది మరియు ఇండియన్ రౌండ్ విభాగంలో 7 మంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపియ్యారు. ఈ జాతీయ స్థాయి పోటీలు ఈ నెల 8 నుండి 12 వ తేదీన గుజరాత్ ప్రాంతంలో జరగనున్నాయన్నారు. ఈ పోటీలకు ఆర్ డి ఎఫ్ ఆర్చరీ అకాడమీ నుండి 13 మంది ఎంపిక కావడం జరిగిందని వీరిని కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్ మరియు వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఆర్చరీ కోచ్ చందూలాల్,జయదాస్, ఎ ఓ ఏకంబ్రం, కళాశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.



అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ : ఎంపీపీ



నవతెలంగాణ-రాయపర్తి

అభివద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని రాయపర్తి మండల ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజా నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు ఎనలేని అభివద్ధి చేశాడని తెలిపారు. ఎర్రబెల్లి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని అండగా నిలిచాడని పేర్కొన్నారు. ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ తో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని వ్యాఖ్యానించారు. నూతన ఎమ్మెల్యేగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అభివద్ధి కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగించాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ కుమార్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామ చంద్రారెడ్డి, జిల్లా పార్టీ నాయకులు వనజ రాణి, ఎంపీటీసీ ఐత రాంచందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ ఉస్మాన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ జాజు నాయక్, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, కుందూరు యాదగిరి రెడ్డి, సంధి వంశీదర్ రెడ్డి, చందు సతీష్, చందు రామ్, ఉబ్బని సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సోమవారం కేయూలోని అంబెడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం, పూలమాలతో సత్కరించిన ప్రొఫెసర్ గాదె సమ్మయ్య మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబెడ్కర్ ప్రజాభవన్‌గా నామకరణం చేయడాన్ని ఆహ్వానిస్తూ నూతనంగా ఏర్పాటు చేయబడిన ప్రభుత్వాన్ని అభినందిస్తూ, అంబెడ్కర్ ఆశయ సాధన కోసం పని చేయాలని ప్రపంచ దేశాలు గర్వించదగ్గ భారత రాజ్యాంగాన్ని సమర్థవంతంగా అమలుపర్చాలన్నారు ఎల్ పి రాజ్ కుమార్ , ప్రొఫెసర్ వై.నర్సింహారెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, నూతన పరిశ్రమ నిర్మాణం చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పించి ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతంచేసి స్వయం ప్రతిపత్తి కలిగిన విశ్వవిద్యాలయాలకు ప్రాతినిధ్యం వహించి పూలే, అంబెడ్కర్ ఆలోచన విధానాన్ని విద్యార్థుల జీవన శైలిలో మార్పు వచ్చే విధమైన నూతన విద్యావిధానాన్ని అమలుపర్చాలని, మహనీయుల జీవిత చరిత్రలని భవిష్యత్ తరాలకు ఆదర్శ ప్రాయంగా ఉండే విధమైన చట్టాల రూపకల్పన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశోధక విద్యార్థి కళ్లెపెల్లి ప్రశాంత్, విద్యార్థి నాయకులు చెల్పూరి శ్రీకాంత్, అరవింద్, నిఖిల్, పవన్ రామ్, ప్రేతాప్, అంజలి, కావ్య, సాయి ప్రియ, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపుతో సంబరాలు

నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యేగా నాయిని రాజేందర్‌రెడ్డి గెలుపొందడంతో వడ్డేపల్లి క్రాస్ రోడ్‌లో తెలంగాణ గౌడ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నకరకంటి మోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా పేల్చి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మోహన్‌గౌడ్ మాట్లాడుతూ పదేళ్ల కెసిఆర్ పాలనలో ప్రజలు విసుకు చెంది కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారని ఉద్బోధించారు. 37 ఏళ్ల రాజకీయ జీవితంలో నాయిని రాజేందర్ రెడ్డి కి మొదటిసారి అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే ప్రజలు కడుపులో పెట్టుకొని భారీ మెజార్టీతో గెలిపించడం సంతోషకరమని చెప్పారు. పశ్చిమ ప్రజలు నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా వినయ్‌భాస్కర్‌కు అవకాశం కల్పిస్తే ప్రజల సమస్యలను విస్మరించారని దుయ్యబట్టారు. బడుగు, బలహీన వర్గాల అభివద్ధి కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగపూరి దయాకర్, ఒంటిమామిడిపల్లి మాజీ ఎంపీటీసీ యాకూబ్ పాషా, మధుకర్ రెడ్డి, సయ్యద్ పాషా, తిరుపతి రెడ్డి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదరణతోనే కాంగ్రెస్ భారీ విజయం



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రజాదరణ తోనే వర్ధన్నపేట లో కాంగ్రెస్ కు భారీ మెజార్టీతో కేఆర్.నాగరాజు ఎమ్మెల్యే గా విజయం సాధించడం జరిగిందని పర్వతగిరి మండల అభివద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజక వర్గంలో అ

- అనూహ్యంగా హస్తానికి మెజారిటీ
- బెడిసి కొట్టిన ఒంటెద్దు పోకడ...

సెంబ్లీ ఎన్నికల్లో ఇంత భారీ ఎత్తున మెజారిటీకి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి, ఈ ఎన్నికలకు సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి అనిల్‌రావు, కూసం రాంచందర్, జూలపల్లి గంగాధర్ రావు, ఎంపిటిసి బొట్ల మహేంద్ర, చీదురు కిష్టయ్య, సురేందర్‌రావు, రతన్ రావు, చలపతిరావు, గడ్డం జనార్ధన్, ఎంపీటీసీ లావుడ్య సరోజన, సునీల్‌రావు, కత్తుల ఐలయ్య, కంటెం సుధాకర్, పోకల శంకర్, సునీల్ రావు పాల్గొన్నారు.

మంత్రివర్గంలో 'నాయిని రాజేందర్‌రెడ్డికి చోటు ఇవ్వాలి

హనుమకొండ చౌరస్తా : వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి క్యాబినెట్లో చోటుఇవ్వాలని సోమవారం అశోక హోటల్ లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి క్యాబినెట్ లో సముచిత స్థానం కల్పించాలి అని అధిష్టానాన్ని విన్నవించుకున్నారు. తోటపవన్ మాట్లాడుతూ ముప్పై ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ, కష్ట కాలంలో పార్టీని, కార్యకర్తలను కాపాడుకున్న నిరాడంబరమైన వ్యక్తి నాయిని. ఎప్పుడు పార్టీ ని వదలకుండ నమ్మిన కార్యకర్తల కోసం నిలబడిన నాయకుడికి తగినప్రాధాన్యత ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ నాయకుడు తోట పవన్ కోరారు. కాంగ్రెస్ పార్టీ కి ఓటువేసి నాయిని రాజేందర్ రెడ్డి గెలిపించిన పశ్చిమ నియోజకవర్గ ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సైండ్ల శ్రీకాంత్, కుమార్‌యాదవ్, గాండ్ల స్రవంతి, భాస్కర్ రెడ్డి, ఎల్లం శ్రీకాంత్,లక్ష్మణ్ రెడ్డి, వెంకట్ రమణ, ఖాజా అహమ్మద్, మంద సుమన్, చందు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల ఫలాలు



నవతెలంగాణ-రాయపర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పాలనలో సంక్షేమ పథకాల ఫలాలను పార్టీలకతీతంగా ప్రజలకు చేరవేయడం జరుగుతుందని బ్లాక్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమ్య నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయ పర్తి మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీ ఇచ్చినందుకుగాను కతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు కన్నతల్లి వంటిదని పేర్కొన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం సంతోషకరం ఉన్నారు. ప్రజానికం కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించారు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా పాలన కొనసాగిస్తామని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకు చేరవేస్తామన్నారు. ప్రతి ఒక పథకం చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉన్నాయని వివరించారు. ఈ సమావేశంలో మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, ముద్రబోయిన వెంకన్న, రెంటాల గోవర్ధన్ రెడ్డి, కష్ణారెడ్డి, మహేందర్ రెడ్డి, కష్ణమాచార్యులు, ఎస్టి అధ్యక్షుడు శ్రీను నాయక్, ఎస్సి అధ్యక్షుడు చిర్ర మల్లయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప సర్పంచ్ ఎండి మైముద్దీన్, జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు తదితరులు పాల్గొన్నారు.

డ్రాయింగ్‌తో ఉపాధి అవకాశాలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

అన్ని కలలోకెల్లా డ్రాయింగ్ చాలా ఓపికతో కూడుకున్నదని డ్రాయింగ్‌లో డిప్లమా కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని సాగంటి ఆర్ట్ అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల అన్నారు. కాశిబుగ్గలోని శ్రీ సాయి విజ్ఞాన భారతి హైస్కూల్ లో సోమవారం సాగంటి ఆర్ట్ అకాడమీ డైరెక్టర్ ఆధ్వర్యంలో డ్రాయింగ్ శిక్షణ తరగతులను మంజుల ప్రారంభించారు. కార్యక్రమంలో డైరెక్టర్ రోజారెడ్డి,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని తహరాపూర్‌లో గౌడ కులస్తులు తమ ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను సోమవారం అంగరంగ వైభవంగా వేదమంత్రోచ్చారణల మధ్య అత్యంత వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవత స్థిర యంత్ర విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటికొండ మౌనిక రవికిరణ్, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

మెరిసిన యువ 'కిషోరం'....

'రేవూరి' గెలుపులో కీలకపాత్ర

నవతెలంగాణ-గీసుగొండ



మంచితనానికి మారుపేరుగా మండలంలోని పలు గ్రామాలలో యువతకు ఆదర్శంగా ప్రజలను ఆపద సమయంలో ఆదుకుంటూ నిస్వార్థంగా ప్రజలకు తనదైన శైలిలో సాయం చేస్తూ ప్రజల మన్ననలను పొందిన ఘనత కిషోర్ రెడ్డికి దక్కుతుంది. మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన అల్లం బాలకిషోర్ రెడ్డి గతంలో బీఆర్ఎస్ లో పనిచేసి పార్టీ బలోపేతానికి ఎంతగానో కషిచేశారు,బీఆర్ఎస్ పార్టీకి ఎంత పని చేసిన గుర్తింపు లేకపోవడంతో ఎలక్షన్ కు రెండు రోజుల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరి మండలంలోని గ్రామాలలో రేవూరి గెలుపు కోసం నిస్వార్థంగా తన సొంత ఖర్చులతో ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను సమీకరణ చేసి రేవూరి గెలుపుకు మండలంలో తనదైన ఒక బెంజ్ మార్కును చూపించాడు. ఒకవేళ కిషోర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో ఉంటే గీసుకొండలో చల్లా గెలుపుకు కావలసిన ఓట్లు మండలంలోని వచ్చి ఉండేవి అని బీఆర్ఎస్ కార్యకర్తలే అనుకుంటున్నారు.

సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన కందకట్ల బొందిలింగం అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. సోమవారం స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి సందర్శించి ఆయన భౌతిక కాయనికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట పిఎసిఎస్ డైరెక్టర్ కందగట్ల ప్రకాష్, నాయకులు గంట శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభిమాని పూజలు

నవతెలంగాణ-గీసుగొండ

మండల కేంద్రానికి చెందిన తాటికొండ నరేందర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే శివాలయంలో వేయి కొబ్బరికాయలు కొట్టి తన మొక్కును చెల్లించుకున్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొమరారెడ్డి, దౌడు, భరత్, సారంగం, జావిద్, ప్రవీణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

11 వరకు 'ఓపెన్' అడ్మీషన్లకు గడువు

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ లో 10వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు ఈనెల 11 వరకు గడువు పొడిగించినట్లు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిని దేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా గడువు పొడిగించినట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 11 లోగా https://www.telanga naopensc hool.org ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సుభాషిని దేవి తెలిపారు.

హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు - 64,200	▲	440
22 క్యారెట్లు - 58,850	▲	400
కిలో వెండి - 83,500		



చికెన్ ధరలు

హైదరాబాద్

బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 88
రిటైల్ (లైవ్)	రూ. 108
స్కిన్‌తో	రూ. 157
స్కిన్‌లెస్	రూ. 178

బిజినెస్

పెరుగుతున్న జీఎస్‌టి వసూళ్లు

- నెలకు సగటున రూ.1.66 లక్ష కోట్లకు చేరిక
- మంత్రి సీతారామన్ వెల్లడి



న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు వస్తు సేవల పన్ను (జీఎస్‌టి) వసూళ్లు నెలకు రూ.1.66 లక్షల కోట్లకు చేరాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సోమవారం పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభమైన సందర్భంగా లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి రాత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. 2017 జులైలో జీఎస్‌టి ప్రవేశపెట్టినప్పటి నుంచి ప్రతీ ఏడాది పన్ను వసూళ్లు పెరుగుతూనే వస్తున్నాయన్నారు. గడిచిన ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు ప్రతీ నెల రూ.1.50 లక్షల కోట్ల పైనా వసూళ్లు జరుగుతున్నాయన్నారు. గతేడాది తో పోల్చితే 11 శాతం వృద్ధి చోటు చేసుకుంటుందన్నారు. 2022-23లో ప్రతీ నెల సగటున రూ.1.50 లక్షల కోట్లు, 2021-22లో రూ.1.23 లక్షల కోట్లు, 2020-21లో రూ.94,734 కోట్ల చొప్పున ప్రతీ నెల వసూళ్లు జరిగాయన్నారు.

కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మరో ప్రశ్నకు సమాధానంగా చెబుతూ 2021-22లో 30 శాతం, 2022-23లో 22 శాతం స్థూల జీఎస్‌టి వసూళ్లు పెరిగాయన్నారు. వ్యాపారులు స్వయం మదింపు ప్రకారం జీఎస్‌టి చెల్లిస్తున్నారని అన్నారు. ఒకవేళ పన్నులు చెల్లించకున్నా.. తక్కువ చెల్లించినా సంబంధిత వ్యాపారులపై చర్యలు తీసుకునే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు ఉందన్నారు. ప్రస్తుత ఏడాది నవంబర్‌లో దేశంలో రూ.1,67,929 కోట్ల వస్తు సేవల పన్నులు (జీఎస్‌టి) వసూళ్లయ్యాయి. గతేడాది ఇదే నెలతో పోలిస్తే 15 శాతం పెరిగాయి. 2023-24లో జీఎస్‌టి వసూళ్లు రూ.1.60 లక్షల కోట్ల మార్కును దాటడం ఇది ఆరోసారి కావడం విశేషం. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో రికార్డు స్థాయిలో రూ.1.87 లక్షల కోట్ల వసూళ్లు నమోదయ్యాయి.

బీఎఫ్‌ఎస్‌ఐ కాన్లేవ్ 2023లో కొత్త ఆవిష్కరణలు

నవతెలంగాణ- హైదరాబాద్

ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ టెక్నాలజీ (ఐఎంటీ), హైదరాబాద్, బీఎఫ్‌ఎస్‌ఐ కన్సార్టియం సహకారంతో 'ఇన్క్లూజివ్ గ్రోత్ కోసం ఇన్నోవేషన్స్' అనే నేపథ్యంతో బీఎఫ్‌ఎస్‌ఐ కాసవ్ మొదటి ఎడిషన్ ను విజయవంతంగా నిర్వహించింది. భారతదేశం 2027 నాటికి 5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను సాధించడానికి సిద్ధంగా ఉంది. దీనికి ప్రభావవంతమైన ఆవిష్కరణలను చేయాల్సి ఉంటుందని కాన్ క్లేవ్ నొక్కిచెప్పింది. ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ (మనీలా), ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్మెంట్ అథారిటీ, బంధన్ బ్యాంక్, జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, సక్సీడ్ ఇన్నోవేషన్ ఫండ్ ప్రతినిధులతో సహా ప్రముఖ వక్తలు, ప్రతినిధులు తమ పరిజ్ఞానం, వ్యూహాలను మార్పిడి చేసుకోవడానికి సమావేశమయ్యారు. ఐఎంటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ శ్రీహర్ష రెడ్డి స్వాగతం పలికారు.

ఎంఎస్‌ఎంఈల అభివృద్ధికి ఒప్పందాలు

నవతెలంగాణ- హైదరాబాద్


ఈ నేపథ్యంలో, భారతీయ వ్యాపారంలో 125 సంవత్సరాలకు పైగా గొప్ప చరిత్ర కలిగిన గోద్రెజ్ గ్రూప్ రుణ సమస్యలు, సవాళ్లను ఎదుర్కోవ డానికి సిద్ధంగా ఉంది. గోద్రెజ్ బ్రాండ్లు భారతీయ వినియోగదారుల విశ్వాసం తో 'నేషన్-బిల్డింగ్' అనే సిద్ధాంతంతో ముందుకు వెళ్తున్న గోద్రెజ్ క్యాపిటల్, దాని భాగస్వామ్య నెట్వర్క్ను గణనీయంగా విస్తరించడం ద్వారా తన నిర్మాణ్ ప్లాట్ఫారమ్పై పెద్ద ఎత్తున అంచనాలు పెట్టుకుంది. డీబీఎస్ బ్యాంక్ ఇండియా, వీసా, అమెజాన్, ఇతర పరిశ్రమల ప్రముఖులతో భాగస్వామ్యాలు ఎంఎస్‌ఎంఈ యజమానులకు వృద్ధి అవకాశాలను అందించడంలో గోద్రెజ్ క్యాపిటల్ నిబద్ధత ను నొక్కి చెబుతున్నాయి. ఈ భాగస్వామ్యాలు ఎంఎస్‌ఎంఈ లను బలోపేతం చేయడానికి రూపొందించబడ్డాయి, వారి వ్యాపార ప్రయాణంలో విభిన్నమైన విలువ ఆధారిత సేవలు, సమగ్ర మద్దతును అందిస్తాయి. దాని నిబద్ధతకు నిదర్శనంగా, భారతీయ ఆర్థిక సేవల రంగం డైనమిక్ ల్యాండ్ స్కేప్ ఎంఎస్‌ఎంఈ వృద్ధికి చురుగ్గా దోహదపడే దృష్టితో 130 భాగస్వాములను చేర్చడానికి నిర్మాణ్ తన సహకార నమూనాను విస్తరించింది.

జనవరిలో ఫార్మా లైవ్ ఎక్స్‌పో

ముంబయి: ఇండియన్ డ్రగ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐడీఎంఏ) వచ్చే నెలలో ముంబయిలో ఫార్మా లైవ్ ఎక్స్‌పో, సమ్మిట్‌ను నిర్వహించనున్నట్లు తెలిపింది. జనవరి 17-19 తేదీల్లో బాంబే ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనున్న ఈ ప్రదర్శనకు 500 మంది ప్రదర్శకులు తమ 20,000 ఉత్పత్తులను ప్రదర్శించనున్నారని ఆ సంస్థ తెలిపింది. ఇందులో కేంద్ర ఔషధ శాఖ, ఫార్మెక్సిల్, ఎఫ్‌ఐపీఐ, ఎఫ్‌పీఎంఐ, బీడీఎంఏ తదితర సంస్థలు భాగస్వామ్యం కానున్నాయని ఆ వర్గాలు తెలిపాయి.


మళ్లీ పుంజుకుంటున్న బిట్ కాయిన్

వాషింగ్టన్ : క్రిప్టో కరెన్సీ బిట్ కాయిన్ మళ్లీ పుంజుకుంటుంది. తాజాగా 40వేల డాలర్లకు చేరింది. గతేడాది మే తర్వాత బిట్ కాయిన్ పెరగడం ఇదే తొలిసారి. వివిధ దేశాల కేంద్రీయ బ్యాంకుల ఆంక్షలు, ప్రభుత్వాల కఠిన నిర్ణయాలతో 2022లో బిట్ కాయిన్ భారీగా పతనాన్ని చవి చూసింది. ఇక ముందు కీలక వడ్డీరేట్లు పెంచే అవకాశం ఉండకపోవచ్చునని యుఎస్ ఫెడ్ రిజర్వు ప్రకటనకు తోడు ద్రవ్యోల్బణం కూడా కాస్త దిగి రావడంతో వచ్చే ఏడాది వడ్డీరేట్లలో కోత విధిస్తామని పేర్కొనడం బిట్ కాయిన్ పుంజు కోవడానికి మద్దతునిచ్చిందని నిపుణులు భావిస్తున్నారు. ఇంతకుముందు 2021 నవంబర్‌లో బిట్ కాయిన్ దాదాపు 69 వేల డాలర్ల ఆల్ టైం గరిష్ట స్థాయికి చేరుకుంది.



నగరంలో మహారాష్ట్ర టూరిజం రోడ్‌షో..

హైదరాబాద్ : మహారాష్ట్ర టూరిజం అండ్ ట్రావెల్ సోమ వారం హైదరాబాద్‌లో రోడ్‌షో నిర్వహించింది. తమ ప్రదర్శనకు భారీ స్పందన లభించిందని ఆ రాష్ట్ర పర్యాటక విభాగం కార్యదర్శి జయశ్రీ భోజ్ తెలిపారు. ఈ షోకు నగరంలోని పర్యాటక రంగంలోని ప్రముఖులు హాజరయ్యారని పేర్కొన్నారు. తమ రాష్ట్రంలో అనేక ఆధ్యాత్మిక కేంద్రాలు సహా ప్రకృతి అందాలు నెలువై ఉన్నాయన్నారు. అంతరాష్ట్ర పర్యాటకాన్ని ప్రోత్సహించా లనేదే తమ లక్ష్యమన్నారు. తాము దేశంలో నిర్వహిస్తున్న రోడ్‌షోలకు గొప్ప స్పందన లభిస్తుందన్నారు.



కమలంలో లొల్లి

రాజస్థాన్‌లో వసుంధర రాజే 'బల ప్రదర్శన'...

సచిన్‌పైలట్‌గా మార్చొదంటూ ఎమ్మెల్యేల ఆగ్రహం





జైపూర్ : ఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో సీఎం అభ్యర్థిని ప్రకటించ కుండానే.. బీజేపీ మూడు చోట్లా గెలిచింది. మార్పునకు పట్టం కట్టిన రాజస్థాన్‌లో ముఖ్య మంత్రి ఎన్నిక రగడగా మారుతోంది. యూపీలో యోగిని సీఎం చేసినట్టు.. రాజస్థాన్ లో నూ ప్రయోగం చేయాలని బీజేపీ భావిస్తోంది. దీనికి వ్యతిరేకంగా వసుంధర రాజే తన ఇంట్లో ఎమ్మెల్యేల సమావేశాన్ని ఏర్పాటు చేయటంతో.. కమలంలో లొల్లి పరాకాష్టకు చేరింది. బీజేపీ అంటే.. క్రమశిక్షణ ఉన్న పార్టీ అని, ఇలాంటి సంస్కృతిని ఎక్కువ కాలం సహించలేమని అధిష్టానం హెచ్చరికలు చేస్తోంది.

వసుంధర బలప్రదర్శన ఎందుకు?

ఎమ్మెల్యేలు వసుంధర ఇంటికి చేరుకుని, ప్రెస్ ముందుకు వచ్చి వసుంధరను సీఎం చేయాలంటూ మాట్లాడుతున్న తీరు చూస్తుంటే ఆమె ఒత్తిడి రాజకీయాలు మొదలుపెట్టారని చెప్పొచ్చు. బీజేపీ నుంచి కొత్తగా ఎన్నికైన జహజ్‌పూర్ ఎమ్మెల్యే గోపీచంద్ మీనా వసుంధర రాజేతో సమావేశమై.. ప్రజలు వసుంధర రాజేను ముఖ్యమంత్రిగా చూడాలను కుంటున్నారని అన్నారు. వసుంధర రాజేను కలిసేందుకు బీవర్ ఎమ్మెల్యే సురేష్ రావత్ కూడా వచ్చారు. వసుంధర ఇంతకుముందు చాలా బాగా పని చేశారని చెప్పుకొచ్చారు. అంతకుముందు జైపూర్‌లోని వసుంధర రాజే నివాసంలోకి అడుగుపెట్టిన బీజేపీ ఎమ్మెల్యే బహదూర్ సింగ్ కోలీ.. వసుంధర రాజే సీఎం కావాలని అంటూనే తాను కూడా పార్టీ నిర్ణయానికే కట్టుబడి ఉన్నానని , హైకమాండ్ తమ మాట వింటుందని చెప్పడం చర్చ నీయాంశమైంది.

మరోవైపు అమాంతంగా 20 మంది ఎమ్మెల్యేలు వసుంధర రాజే ఇంటికి చేరుకోవటం హైకమాండ్‌ను కలవరపరుస్తోంది. వసుంధరకు సీఎంగా పట్టం కట్టేందుకు హైకమాండ్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిందా.. లేక రాజస్థాన్ మాజీ సీఎం.. నిప్పులు చెరిగేందుకు సిద్ధమయ్యారా అనే చర్చ హాట్ హాట్‌గా సాగుతోంది. ఎందుకంటే కేంద్ర నాయకత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లేకుండా తన ఇంటి వద్ద ఎమ్మెల్యేల కవాతు నిర్వహించే దమ్ము, ధైర్యం బీజేపీలో ఏ నాయకుడికి లేదు. మరోవైపు సీఎం పదవికి మరో పోటీదారుగా భావిస్తున్న బాల్కనాథ్ ఢిల్లీ చేరుకున్నారు. ఇదిలా ఉంటే వసుంధర బీజేపీలో సచిన్ పైలట్ బాటలో పయనిస్తున్నారా? సచిన్ పైలట్ తన నాయకత్వంలోనే ఎన్నికలు జరిగాయని, కాంగ్రెస్ విజయానికి తానే కారణమని భావించారు. అయితే, ఆయనకు ఎప్పుడూ 20 మందికి పైగా ఎమ్మెల్యేల బహిరంగ మద్దతు లభించలేదు. సచిన్ పైలట్ కాంగ్రెస్‌లో అసమ్మతి గా మారి తన కెరీర్‌లో ఐదేండ్లు ఎలా గడిపారో ఆయనకు మాత్రమే తెలుసు.

వసుంధరకి ఎలాంటి ఆప్షన్స్ ఉన్నాయి?


పార్టీపై ఒత్తిడి తెచ్చే స్థాయికి వసుంధర తనను తాను తీసుకెళ్తే.. ఫలితం ఆమెకు అనుకూలంగా వస్తుందన్న ఆశ లేకపోలేదు. ప్రస్తుతం ఆమె ఇంటికి దాదాపు 20 మంది ఎమ్మెల్యేలు వచ్చినట్టు సమాచారం. ఆమె ఇంటికి చేరుకోవడానికి ధైర్యం చూపించిన ఎమ్మెల్యేలు వసుంధరకు గట్టి మద్దతుదారులేనన్నది నిజం. అయితే కాంగ్రెస్‌కు చెందిన 69 మంది ఎమ్మెల్యేలు కలిసి కూడా ఆమెకు మేలు చేయలేరు.

2024 లోక్‌సభ ఎన్నికలపై వసుంధర ఆశ

రాజస్థాన్‌లో వసుంధరకు ఇప్పటికీ విపరీతమైన ప్రజా మద్దతు ఉందనడంలో సందేహం లేదు. రాజస్థాన్‌లోని స్థానిక నాయకులలో ఆమె అత్యంత ప్రజాదరణ పొందిన మహిళా నేతగా రాణిస్తున్నారు. ర్యాలీలలో తమ సత్తా ఏంటో చూపారు. రాజ్‌పుత్ కుమార్తె, జాట్ కోడలు, గుర్జార్‌ల సమన్‌ల ఇమేజ్ కారణంగా, ఆమె ప్రతి తరగతిలోకి చొచ్చుకుపోయారు. ఈ కారణంగానే బీజేపీ హైకమాండ్ ఆమెకు పగ్గాలు ఇవ్వకపోగా, ఒంటరిగా ఉండేందుకు కూడా అనుమతించటం లేదు. అయితే ఈ ఎన్నికల్లో వసుంధరలో తన సొంత జిల్లాలో ఏమీ చేయలేకపోయానన్న ఆవేదన వ్యక్తమవుతోంది. ధోల్‌పూర్ జిల్లాలోని నాలుగు సీట్లలో ఒక్కటి కూడా బీజేపీ గెలవలేకపోయింది. అలా వసుంధర టీమ్‌లోని చాలా మంది ముఖ్యమైన నేతలు ఈ ఎన్నికలలో విజయం సాధించలేకపోయారు. వసుంధర ఒత్తిడి తెస్తే 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల వరకు రాజస్థాన్ అధికార బాధ్యతలను పార్టీ ఆమెకు అప్పగించే అవకాశం ఉంది. ఎందుకంటే ప్రస్తుతం బీజేపీ దృష్టి పూర్తిగా 2024 లోక్‌సభ ఎన్నికలపైనే ఉంది. అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్ మధ్య జరిగిన పోరుతో రాజస్థాన్‌లో కాంగ్రెస్ ఎలా చీలిపోయిందో, అదే విధంగా వసుంధర రాజే వల్ల బీజేపీ కూడా బలహీనపడాలని ఆ పార్టీ కోరుకోవడం లేదన్నట్టు సంకేతాలిస్తోంది.

ఆప్ ఎంపీ రాఘవ్ చద్దాపై సస్పెన్షన్ ఎత్తివేత

నవతెలంగాణ- న్యూఢిల్లీ బ్యూరో



ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దాపై సస్పెన్షన్ వేటు ఎత్తి వేశారు. ఈ మేరకు సోమవారం రాజ్యసభ చైర్మెన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ సస్పెన్షన్ రద్దు చేశారు. ఆయనపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఒక తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టారు.

సభా కార్యక్రమాలకు హాజరు కాకుండా విధించిన సస్పెన్షన్ కారణంగా ఇంతవరకూ ఆయనకు పడిన శిక్ష సరిపోతుందని, సోమవారం నుంచి ఆయన సస్పెన్షన్ రద్దు చేసే విషయాన్ని సభ పరిశీలించాలని ఆ తీర్మానంలో ఆయన పేర్కొన్నారు. సస్పెన్షన్‌ను రద్దు చేయాలని రాజ్యసభ చైర్మెన్ తీసుకున్న నిర్ణయంపై రాఘవ్ చద్దా హర్షం వ్యక్తం చేశారు. 115 రోజుల సస్పెన్షన్ కాలంలో తనను ఆదరించి, ఆశీస్సులందించిన ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను సాగిస్తున్న పోరాటానికి అందరూ ధైర్యమిచ్చారని అన్నారు. గత ఆగస్టు 11న రాఘవ్ చద్దా రాజ్యసభ నుంచి సస్పెండయ్యారు. దేశ రాజధాని ఢిల్లీ (సవరణ)-2023పై ప్రతిపాదిత సెలక్ట్ కమిటీకి అనుమతి తీసుకోకుండానే కొందరు సభ్యుల పేర్లను చేర్చినందుకు ఆయనపై సస్పెన్షన్ వేటు పడింది. రాజ్యసభ నేత పియూష్ గోయల్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. దీనిపై సభా హక్కుల కమిటీ విచారణ జరిపి, నివేదిక ఇచ్చేంత వరకూ సస్పెన్షన్ కొనసాగుతుందని ఆయన ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని రాఘవ్ చద్దా సుప్రీంకోర్టులో సవాలు చేశారు. బేషరతు క్షమాపణకు ఆయన అంగీకరించడంతో ఆయన క్షమాపణను సానుకూలంగా పరిశీలించాలని రాజ్యసభ చైర్మెన్‌కు అత్యున్నత న్యాయస్థానం సూచించింది.

శివరాజ్ క్యాబినెట్‌లో 12 మంది మంత్రుల ఓటమి



జైపూర్: మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ గెలిచినా ..శివరాజ్ క్యాబినెట్‌లోని 12 మంది మంత్రులు ఓటమిపాల య్యారు. ఆ రాష్ట్ర హోం మంత్రి నరోత్తమ్ మిశ్రా సహా క్యాబి నెట్‌లోని సీనియర్ మంత్రులు విజయాన్ని అందుకోలేక పోయారు. ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం రాష్ట్రంలో 230 అసెంబ్లీ స్థానాలుండగా... 163 చోట్ల బీజేపీ అభ్యర్థులు గెలిచారు. కాంగ్రెస్ 66 సీట్లు మాత్రమే గెలుచుకుంది. అదే సమయంలో భారత్ ఆదివాసీ పార్టీకి ఒక స్థానం లభించింది. మధ్యప్రదేశ్‌లో అధికారాన్ని నిలబెట్టుకోవడంతో పాటు ఎమ్మెల్యేల సంఖ్యను పెంచుకున్నామని బీజేపీ సంబురాలు చేసుకుంటున్నా.. ఆ 12 మంది మంత్రుల ఓటమిని దిగ మింగుకోలేకపోతోంది.రాష్ట్ర హోం మంత్రి నరోత్తమ్ మిశ్రా కాంగ్రెస్ అభ్యర్థి రాజేంద్ర భారతిపై 7,742 ఓట్ల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది.

ఓటమిని ఎదుర్కొన్న ఇతర ప్రముఖ మంత్రుల్లో అటర్ నుంచి అరవింద్ భడోరియా, హర్ది నుంచి కమల్ పటేల్ , బాలాఘాట్ నుంచి గౌరీశంకర్ బిసెన్ ఉన్నారు. వీరితో పాటు బద్వానీ నుంచి ప్రేమ్ సింగ్ పటేల్, బమోరీ నుంచి మహేంద్ర సింగ్ సిసోడియా, బద్నావర్ నుంచి రాజవర్ధన్ సింగ్ దత్తిగావ్, గ్వాలియర్ రూరల్ నుంచి భరత్ సింగ్ కుష్వాహా, అమర్పటన్ నుంచి రాంఖేలవన్ పటేల్, పోహ్రీ నుంచి సురేశ్ ధాకడ్, పార్శ్వం నుంచి రాంకిషోర్ కవ్రే ఓడి పోయిన మంత్రుల్లో ఉన్నారు. మరో మంత్రి, మాజీ ముఖ్యమంత్రి ఉమాభారతి మేనల్లుడు రాహుల్ సింగ్ లోధి ఖర్గ్‌పూర్ నుంచి పరాజయం పాలయ్యారు. బీజేపీ అభ్యర్థి ఇమర్తి దేవి (సింధియా విధేయురాలు కూడా) దాబ్రా నుంచి కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ రాజే చేతిలో 2,267 ఓట్ల తేడాతో ఓడిపోయారు. సాత్నా నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన గణేష్ సింగ్ 4,041 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి సిద్ధార్థ్ సుఖ్‌లాల్ కుష్వాహా చేతిలో ఓడిపోయారు.

సీఎం రేసులో పలువురు...

ముఖ్యమంత్రి పదవికి రేసు మొదలైంది. కేంద్ర వ్యవ సాయశాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, మోరెన్ జిల్లాలోని దిమాని అసెంబ్లీ స్థానం నుంచి బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)కి చెందిన బల్వీర్ సింగ్ దండోటియాపై 24,461 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మరో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ పటేల్ కాంగ్రెస్‌కు చెందిన లఖన్ సింగ్ పటేల్‌ను 31,310 ఓట్ల తేడాతో ఓడించి నర్సింగ్‌పూర్ అసెంబ్లీ స్థానంలో గెలుపొందారు.ముఖ్యమంత్రి పదవికి మరో అభ్యర్థి, బీజేపీ జనరల్ సెక్రెటరీ కైలాశ్ విజయ వర్గియా కాంగ్రెస్ అభ్యర్థి , సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ శుక్లాను ఓడించారు.


ఇండోనేషియాలో పేలిన అగ్నిపర్వతం.. 11 మంది హైకర్లు మృతి



జకార్తా: పశ్చిమ ఇండోనేషియాలోని అగ్ని పర్వత్వం పేలడంతో 11 మంది హైకర్లు మరణించారు. మరో ముగ్గురిని సహాయక బృందాలు రక్షించినట్లు అధికారులు సోమవారం తెలిపారు. గల్లంతైన వారి ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు. సుమత్రా ద్వీపంలో 2,891 మీటర్లు (9,484 అడుగుల) ఎత్తులో ఉన్న మౌంట్ మరాపీ ఆదివారం విస్ఫోటనం చెందింది. అగ్ని పర్వతం నుండి ఎత్తులో మూడు వేల మీటర్ల ఎత్తులో బూడిద చిమ్మిన దృశ్యాలు మీడియాలో వైరలయ్యాయి. సమీప గ్రామాలపై బురద ప్రవహించినట్లు అధికారులు తెలిపారు. సోమవారం ఉదయం ఈ పర్వతంపై మొత్తం 75 మంది ట్రెక్కింగ్ వెళ్లినట్లు పదాంగ్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ అధ్యక్షుడు అబ్దుల్ మాలిక్ వెల్లడించారు. వీరిలో 11 మంది పర్యాటకులు మరణించినట్లు నిర్ధారించారు. 12 మంది గల్లంతు కాగా, మరో 49 మంది పర్వతం నుండి కిందకి దిగారని, వారిని ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. అగ్నిపర్వతం వద్ద కాలిన గాయాలతో ముగ్గురు కనిపించారని, వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని మాలిక్ వివరించారు.

ఇప్పటికీ విస్ఫోటనం కొనసాగుతోందని, దీంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అన్నారు. అగ్నిపర్వతం నుండి పొగ, బూడిద సమీప ప్రాంతాలను కమ్మేశాయని చెప్పారు. విస్ఫోటనం తర్వాత బూడిద వర్షం కురిసిందని మౌంట్ మారాపి మానిటరింగ్ స్టేషన్‌లోని అధికారి అహ్మద్ రిఫాండి తెలిపారు. 10,000 కన్నా ఎక్కువ జనాభా ఉన్న పశ్చిమ సుమత్రాలోని మూడవ అతిపెద్ద నగరమైన బుకిట్టింగిని కూడా బూడిద కమ్మేసిందని అన్నారు. గ్రామస్తులకు మాస్కులు అందించామని, ఇళ్లలోనే ఉండాల్సిందిగా ఆదేశించినట్లు స్థానిక విపత్తు ఏజన్సీ అధికారి అడే సెటియావాన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇండోనేషియా ద్వీప సమూహం పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్‌లో ఉందని, ఖండాల ప్లేట్ల కదలిక కారణంగా ఈ ప్రాంతంలో తరుచూ అగ్నిపర్వతాల విస్ఫోటనం, భూకంపం సంభవిస్తుంటాయి. ఆగ్నేయాసియా దేశంలో సుమారు 130 క్రియాశీల అగ్నిపర్వతాలు ఉన్నాయి.





యూనివర్శిటీ, కళాశాలల్లో మోడీ సెల్ఫీపాయింట్ యూజీసీ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి

- సీపీఐ(ఎం)ఎంపీ వి.శివదాసన్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



దేశంలోని యూనివర్శిటీలు, కళాశాలల్లో ప్రధాని నరేంద్ర మోడీ ఫొటోతో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలన్న యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) ఎంపీ వి.శివదాసన్ డిమాండ్ చేశారు. ఈ ప్రతిపాదన దేశంలోని ఉన్నత విద్యా రంగాన్ని అవమానించడమేనని అన్నారు. సంకుచిత రాజకీయ ప్రచారానికి విద్యార్థులను సాధనాలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. యూజీసీ వంటి ముఖ్య సంస్థల సారథ్యంలో ఇలాంటి ఉత్తర్వులిచ్చే వ్యక్తులుండడం దేశ ప్రయోజనాలకు మేలు చేయదని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వును ఉప సంహరించుకునేలా జోక్యం చేసుకోవాలని ప్రధాని మోడీకి ఆయన లేఖ రాశారు.

'ఓటుకు నోటు' కేసు విచారణ జనవరికి వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసు విచారణను సుప్రీంకోర్టు జనవరి నెలకు వాయిదా వేసింది. 'ఓటుకు నోటు' కేసు నుంచి తనను తప్పించాలంటూ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఇటీవల విచారణ సందర్భంగా రేవంత్ వేసిన రెండు పిటిషన్లను కొట్టేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం, వెంకట వీరయ్య పిటిషన్‌ను వాయిదా వేసింది. ఈ పిటిషన్ సోమవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్.వి.ఎన్. భట్టితో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది.

పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, తెలంగాణ ప్రభుత్వం తరపు స్టాండింగ్ కౌన్సిల్ శ్రీహర్ష పిచారాలు హాజరయ్యారు. ప్రస్తుతం తన ఆరోగ్యం బాగాలేనందున వాదనలు కొనసాగించలేనని సిద్ధార్థ లూథ్రా కోర్టుకు నివేదించారు. అందువల్ల ఈ పిటిషన్ తో పాటు దీనికి అనుబంధంగా మరో పిటిషన్ విచారణను వాయిదా వేయాలని అభ్యర్థించారు. అయితే జనవరిలో విచారణ చేపట్టేందుకు జస్టిస్ సంజీవ్ ఖన్నా అంగీకారం తెలపగా.. జనవరి 6 కాకుండా మరే ఇతర రోజైన విచారణ చేపట్టాలని మరోసారి కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ధర్మాసనం కేసు విచారణను జనవరి నెలకు వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది.

ఉమ్మడి ఆస్తుల విభజన జాప్యంపై... దాఖలైన పిటిషన్‌పై విచారణ మార్చికి వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉమ్మడి ఆస్తుల విభజనలో జాప్యంపై దాఖలైన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు వచ్చే ఏడాది మార్చికి వాయిదా వేసింది. ఆస్తుల విభజన వ్యవహారంలో జాప్యం పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఇప్పటికే ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. కాగా మరోసారి ఈ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్.వి.ఎన్.భట్టితో కూడిన ధర్మాసనం ముందుకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేంద్రం తరపు హాజరైన న్యాయవాదులు ఈ సందర్భంగా పలు అంశాలను ప్రస్తావించారు. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొన్న ధర్మాసనం... వివిధ అంశాల రీత్యా ఈ పిటిషన్ పై తదుపరి విచారణను మార్చికి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది.